# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 13 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 23

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుళ పక్షం నవమి తె.3.31 వరకు, మఖ రా.12.22, వర్జ్యం మ.12.22 నుంచి 1.56 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## భాగస్వామ్య సదస్సుకు ముస్తాబైన

# సాగర తీరం

● 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు ● ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ● ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు ● రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో 410 ఒప్పందాలు ● 7.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా ● ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సిర్మా ఎస్జీఎస్




2లో

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో 5వసారి 'భాగస్వామ్య సదస్సు'కు విశాఖ నగరం సిద్ధమవుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేవలం ఒకసారి సదస్సు నిర్వహించగా, క్షేత్రస్థాయిలో గ్రౌండింగ్ చేసి ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమలు 6-8 శాతం కూడా లేవు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గతంలోలా కాకుండా ప్రతి ఒప్పందం క్షేత్రస్థాయిలో కార్యాచరణకు వచ్చేలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. 'టెక్నాలజీ ట్రస్ట్ అండ్ ట్రేడ్ - నావిగేటింగ్ ది న్యూ జియో ఎకనామిక్ ఆర్డర్' అనే థీమ్తో ఈ నెల 14, 15 తేదీల్లో సదస్సు నిర్వహిస్తోంది.

## మావాళ్లు ప్రతిభావంతులు కారు

● అందుకే విదేశీ ఉద్యోగుల అవసరం ఉంది ● హెచ్1బీ వీసా సంస్కరణలపై మాట మార్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్




6లో

## రాష్ట్రంలో ఒకేసారి 3 లక్షల

# గృహ ప్రవేశాలు




● 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగిస్తున్న కూటమి ప్రభుత్వం ● అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎన్నికల మేనిఫెస్టో అమల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేరుస్తోంది. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం పూర్తి చేసిన ఈ ఇళ్లలో ఒకేమారు లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 3 లక్షల ఇళ్లలో లబ్దిదారుల గృహ ప్రవేశాలు జరుగనున్నాయి.



2లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● 595 పాయింట్ల లాభంతో 84,466 వద్ద స్థిరపడ్డ సెన్సెక్స్ ● 180 పాయింట్లు పెరిగి 25,875 వద్ద ముగిసిన నిఫ్టీ ● ఐటీ, ఆటో, ఫార్మా రంగాల్లో వెల్లువెత్తిన కొనుగోళ్లు

## 26/11 తరహా కుట్రకు ప్లాన్



6లో

● ఎర్రకోట పేలుడుకు 200 ఐఈడీల వినియోగం ● దేశ రాజధానిపై పెద్ద కుట్ర భగ్నం ● తవ్వే కొద్దీ వెలుగులోకి సంచలన విషయాలు ● పాక్ ఆధారిత ఉగ్ర ముఠా జైషే మహ్మద్ సంబంధాలు ● ఫోరెన్సిక్ పరీక్షల్లో కొత్త ఆధారాలు లభ్యం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 30 ట్రిలియన్ డాలర్ల

# ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

● ఆ దిశగా విద్యాసంస్కరణలకు శ్రీకారం ● డిగ్రీలతో పాటు నైపుణ్యాలపై యువత దృష్టి సారించా ● స్కిల్ అంతరాలను భర్తీ చేసేందుకే ఏపీలో నైపుణ్య గణన ● పెట్టుబడుల సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ● సీఐఐ విట్ ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్

భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుంది, దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్నది ప్రధాని నరేంద్ర మోడీ విజన్, ఆ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడానికి ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



2లో

## చంద్రబాబు హామీ ఇచ్చిన

# 24 గంటల్లోపే జీవో

● మైనారిటీల పక్షం.. కూటమి ప్రభుత్వం ● సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



2లో

## పార్టనర్‌షిప్ సమ్మిట్ భద్రతపై హోం మంత్రి సమీక్ష




2లో

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై హోం మంత్రి వంగల పూడి అనిత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌కు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను అత్యంత పటిష్ఠంగా చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు.

## అంతా ఇంతే!



మీరు గెలిచింది ఎగ్జిట్ పోల్స్‌లోనే అసలు ఫలితాలు రేపు...

## సెంటు భూమి పేరుతో

# రూ.7500 కోట్ల దోపిడీ

● భూసేకరణలో భారీ అవినీతి ● పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు ● మూడు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి ● మంత్రి అనగాని సత్య ప్రసాద్



2లో

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్, ఆయన అనుచరులు భారీ దోపిడికి తెర లేపారని ఆరోపించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో జగన్ సేదతీరేవారని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా పేరుతో జగన్ అండ్ కో రూ.7,500 కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను కూడా పంచకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి జగన్ అండ్ కో నెట్టారని మండిపడ్డారు.

## మొంథాతో ప్రభుత్వాసుపత్రులకు

# తీవ్ర నష్టం

● రాష్ట్ర వ్యాప్తంగా 40 ప్రభుత్వాసుపత్రుల భవనాలు దెబ్బతిన్నాయి ● మరమ్మతులు చేసేందుకు రూ.13.13 కోట్లు అవసరమన్న మంత్రి ● వైద్య ఆరోగ్య శాఖలో తాత్కాలికంగా ప్రతిపాదనలు సిద్ధం : మంత్రి సత్యకుమార్



2లో

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలవల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40 ప్రభుత్వాసుపత్రుల భవనాలు దెబ్బతిన్నాయని, వీటికి తక్షణం మరమ్మతులు చేసేందుకు రూ.13.13 కోట్లు అవసరమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ తాత్కాలికంగా ప్రతిపాదనలు సిద్ధంచేసింది. ఈ వివరాలను అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అందచేశారు.

## సిసిఐ ద్వారా ప్రత్తి

# మొత్తం కొనుగోలు

● చిలకలూరిపేటతో పాటు 11 ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ● నిబంధనల పేరుతో రైతుల్ని కష్ట పెట్టొద్దు ● అధిక దిగుబడి పంటలకు ఎంఎస్పీతో మద్దతిస్తాం ● రైతుల ఇబ్బందుల్లో సీఎం చంద్రబాబు అండగా ఉన్నారు ● త్వరలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ● మంత్రి గొట్టిపాటి రవికుమార్

రైతుల వద్ద ఉన్న ప్రత్తి పంటలి మొత్తాన్నీ సిసిఐద్వారా కొనుగోలు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను కోరారు. చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ లో బుధవారం నాడు మంత్రి గొట్టిపాటి, స్థానిక ఎమ్మెల్యే పి.పుల్లారావుతో కలిసి ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలుకు వచ్చిన ప్రత్తి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట దిగుబడిని, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఈ ఏడాది ప్రత్తి పంటకు అధిక దిగుబడి వచ్చిందన్నారు. గతేడాది కంటే ఎంఎస్ పి (కనీస మద్దతు ధర) 6 నుంచి 7 శాతం అధికంగా పెంచినా రైతులకు ఇబ్బంది ఉందని పేర్కొన్నారు.




2లో



"జీవితం కథల సమాహారం."
- రస్కిన్ బాండ్



"పుస్తకం ఆలోచనల పంట."
- ఖలీల్ జిబ్రాన్



"ప్రతీ కవి సమాజానికి అద్దం చూపుతాడు."
- రవీంద్రనాథ్ ఠాగూర్

# విశాఖలో ఐటి కంపెనీల జాతర!

● పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే కనిపిస్తున్న సందడి ● నేడు 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్ భూమి పూజ ● రహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ రేపు శ్రీకారం ● వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్




అమరావతి: విశాఖపట్నంలో 14-15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటి కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, 13వ తేదీన నాలుగు ఐటి కంపెనీలతో పాటు రహేజా ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టిసిఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ హబ్ ను రూ.1.35లక్షల కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖపట్నంపై జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి.

1). సెయిల్స్ సాఫ్ట్ వేర్ విశాఖపట్నం ఐటి హిల్ నెం.3లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ఏర్పాటుచేయనున్న అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ కు మంత్రి లోకేష్ భూమి పూజ చేయనున్నారు. దీనిద్వారా 300కు పైగా ఐటి నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఎఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్ పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ దృష్టి సారిస్తుంది. భారత్ తో పాటు యుఎస్, యుకెలలో క్లయింట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ భారత్ లో క్లౌడ్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్ లను నిర్వహిస్తోంది.

2). ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ విశాఖ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్ మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటి సొల్యూషన్స్, ఐటిఓ సేవల డెలివరీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఎఐ, ఆటోమేషన్-ఎనేబుల్డ్ బిపిఓకెపిఓ సామర్థ్యాలతో హెల్త్‌కేర్ ఐటీస్ సేవల డెలివరీ, ఏజెంట్ ఏఐ, జనరేటివ్ ఏఐ సొల్యూషన్స్పై దృష్టి సారించి, విశాఖలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటుచేస్తుంది. 60 మిలియన్ డాలర్ల వార్షికాదాయం కలిగిన ఐ స్పేస్ సంస్థ... ప్రస్తుతం భారత్ లో 1200మంది, యుఎస్ లో 300 మంది సిబ్బందిని కలిగి ఉంది.

3). టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ విశాఖ ఐటి హిల్ నెం.2లో టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖ యూనిట్ ద్వారా లో-కోడ్, ఎఐ టెక్నాలజీలపై దృష్టిసారించడం ద్వారా తమ పోర్ట్ ఫోలియోను బలోపేతం చేయాలని భావిస్తోంది. రాబోయే ఐదేళ్లలో 2వేలమంది వరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. భారత్, యుఎస్ఎ, యుకె, యుఎఇలలో టెక్ తమ్మిన తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

4). ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ గ్లోబల్ డెవలప్ మెంట్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేస్తారు. దీనిద్వారా ఎఐ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇన్నొవేషన్ కార్యకలాపాలను ఫినోమ్ సంస్థ నిర్వహిస్తుంది. తొలివిడతలో రూ.20కోట్ల పెట్టుబడితో యూనిట్ ను నెలకొల్పి 400మందికి ఉపాధి కల్పిస్తారు. రెండోవిడతలో రూ.185 కోట్ల పెట్టుబడితో 2,100మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఎఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్ పై ఫినోమ్ దృష్టి సారిస్తుంది.

5). రహేజా ఐటి స్పేస్ రెసిడెన్షియల్ ప్రాజెక్టు లి విశాఖపట్నం మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా ఐటి స్పేస్ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖనగరానికి పెద్దఎత్తున ఐటి, కంపెనీలు, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వస్తున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు అవసరమైన ఐటి స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్లను రహేజా సంస్థ నిర్మిస్తుంది. తొలివిడతలో రూ.2,172 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రహేజా సంస్థ...8వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. 5.9 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన రహేజా సంస్థ... దేశవ్యాప్తంగా కమర్షియల్ ఆఫీస్ స్పేస్, రెసిడెన్షియల్, హాస్పిటాలిటీ, రిటైల్, మాల్స్ సెగ్మెంట్ లో కీలకపాత్ర పోషిస్తోంది. మైండ్ స్పేస్ ఆర్ఈఐటి ద్వారా 300కు పైగా ప్రధాన క్లయింట్లకు రహేజా ఐటి స్పేస్ సేవలను అందిస్తోంది.

6). వరల్డ్ ట్రేడ్ సెంటర్ విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. 7.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతికతతో డబ్ల్యుటిసిని నిర్మిస్తారు. విశాఖలో నిర్మించే వరల్డ్ ట్రేడ్ సెంటర్ ద్వారా వాణిజ్యసేవలు, నాలెడ్జి సేవలు అందిస్తారు. వ్యాపారులకు అవసరమైన పూర్తిస్థాయి సమాచారంతో పాటు నైపుణ్యాలను కూడా అందిస్తారు. ఇక్కడ వ్యాపార ప్రతినిధులు, భాగస్వాములకు సంబంధించి బిజినెస్ నెట్ వర్కింగ్, మార్కెట్ యాక్సెస్ లతో కన్సల్టింగ్ నెట్ వర్క్ తో అనుసంధానం చేస్తారు. ప్రాంతీయ, జాతీయ అభివృద్ధికి దోహదపడే పరిశ్రమలకు విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మద్దతునిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా ఏర్పాటవుతున్న ఈ సంస్థ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే విశాఖలో ఐటి కంపెనీల జాతర!లి లిరేపు 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజలి లిరహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ రేపు శ్రీకారంలి లివరల్డ్ ట్రేడ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్లి అమరావతి: విశాఖపట్నంలో ఈనెల 14-15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటి కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, 13వ తేదీన నాలుగు ఐటి కంపెనీలతో పాటు రహేజా ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టిసిఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ హబ్ ను రూ.1.35లక్షల కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖపట్నంపై జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి.

1). సెయిల్స్ సాఫ్ట్ వేర్ విశాఖపట్నం ఐటి హిల్ నెం.3లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ఏర్పాటుచేయనున్న అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ కు మంత్రి లోకేష్ భూమి పూజ చేయనున్నారు. దీనిద్వారా 300కు పైగా ఐటి నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఎఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్ పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ దృష్టి సారిస్తుంది. భారత్ తో పాటు యుఎస్, యుకెలలో క్లయింట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ భారత్ లో క్లౌడ్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్ లను నిర్వహిస్తోంది. 2). ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ విశాఖ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్ మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటి సొల్యూషన్స్, ఐటిఓ సేవల డెలివరీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఎఐ, ఆటోమేషన్-ఎనేబుల్డ్ సామర్థ్యాలతో హెల్త్‌కేర్ సేవల డెలివరీ, ఏజెంట్ , జనరేటివ్ సొల్యూషన్స్పై దృష్టి సారించి, విశాఖలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటుచేస్తుంది. 60 మిలియన్ డాలర్ల వార్షికాదాయం కలిగిన ఐ స్పేస్ సంస్థ... ప్రస్తుతం భారత్ లో 1200మంది, యుఎస్ లో 300 మంది సిబ్బందిని కలిగి ఉంది. 3). టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ విశాఖ ఐటి హిల్ నెం.2లో టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖ యూనిట్ ద్వారా లో-కోడ్, ఎఐ టెక్నాలజీలపై దృష్టిసారించడం ద్వారా తమ పోర్ట్ ఫోలియోను బలోపేతం చేయాలని భావిస్తోంది. రాబోయే ఐదేళ్లలో 2వేలమంది వరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. భారత్, యుఎస్ఎ, యుకె, యుఎఇలలో టెక్ తమ్మిన తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 4). ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ గ్లోబల్ డెవలప్ మెంట్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేస్తారు. దీనిద్వారా ఎఐ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇన్నొవేషన్ కార్యకలాపాలను ఫినోమ్ సంస్థ నిర్వహిస్తుంది. తొలివిడతలో రూ.20కోట్ల పెట్టుబడితో యూనిట్ ను నెలకొల్పి 400మందికి ఉపాధి కల్పిస్తారు. రెండోవిడతలో రూ.185 కోట్ల పెట్టుబడితో 2,100మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఎఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్ పై ఫినోమ్ దృష్టి సారిస్తుంది. లి5). రహేజా ఐటి స్పేస్ రెసిడెన్షియల్ ప్రాజెక్టు విశాఖపట్నం మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా ఐటి స్పేస్ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖనగరానికి పెద్దఎత్తున ఐటి, కంపెనీలు, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వస్తున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు అవసరమైన ఐటి స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్లను రహేజా సంస్థ నిర్మిస్తుంది. తొలివిడతలో రూ.2,172 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రహేజా సంస్థ...8వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. 5.9 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన రహేజా సంస్థ... దేశవ్యాప్తంగా కమర్షియల్ ఆఫీస్ స్పేస్, రెసిడెన్షియల్, హాస్పిటాలిటీ, రిటైల్, మాల్స్ సెగ్మెంట్ లో కీలకపాత్ర పోషిస్తోంది. మైండ్ స్పేస్ ద్వారా 300కు పైగా ప్రధాన క్లయింట్లకు రహేజా ఐటి స్పేస్ సేవలను అందిస్తోంది. 6). వరల్డ్ ట్రేడ్ సెంటర్ విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. 7.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతికతతో డబ్ల్యుటిసిని నిర్మిస్తారు. విశాఖలో నిర్మించే వరల్డ్ ట్రేడ్ సెంటర్ ద్వారా వాణిజ్యసేవలు, నాలెడ్జి సేవలు అందిస్తారు. వ్యాపారులకు అవసరమైన పూర్తిస్థాయి సమాచారంతో పాటు నైపుణ్యాలను కూడా అందిస్తారు. ఇక్కడ వ్యాపార ప్రతినిధులు, భాగస్వాములకు సంబంధించి బిజినెస్ నెట్ వర్కింగ్, మార్కెట్ యాక్సెస్ లతో కన్సల్టింగ్ నెట్ వర్క్ తో అనుసంధానం చేస్తారు. ప్రాంతీయ, జాతీయ అభివృద్ధికి దోహదపడే పరిశ్రమలకు విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మద్దతునిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా ఏర్పాటవుతున్న ఈ సంస్థ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

# అడవిని ఆక్రమించిన వారి పేర్లు ఆన్‌లైన్‌లో



● ఆక్రమణ దారుల వివరాలు శాఖ వెబ్ సైట్‌లో వెల్లడి ● ఎవరి ఆక్రమణలో ఎంత ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకి తెలియాలి ● అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠిన చర్యలకి ఉపక్రమించండి ● మంగళంపేట అటవీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ రిపోర్డులను ప్రాతిపదికగా తీసుకొని ముందుకు వెళ్ళాలి ● మాజీ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయి..? ● రాజకీయాలకు అతీతంగా భావి తరాలకు ప్రకృతి సంపద అందించాలి ● అటవీ భూముల పరిరక్షణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'అటవీ భూములు ప్రకృతి సంపద.. జాతి ఆస్తి. వాటిని ఆక్రమించిన వారు, చట్టాన్ని ఉల్లంఘించి అతిక్రమణలకు పాల్పడిన వారు కచ్చితంగా శిక్షార్హులవుతారు. అటవీ భూముల జోలికి వెళితే అది ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు. అటవీ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీన్ని నెరవేర్చే ప్రక్రియను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేపడుతుంద'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. వన్య ప్రాణి రక్షిత అటవీ భూముల్లోను, అటవీ ప్రాంతాల్లోనూ అటవీ ఆస్తులు కబ్జా చేసి భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్ళాలి అన్నారు. అటవీ భూములను రక్షించుకొని, రాబోయే తరాలకు అందజేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరికీ భయపడాల్సిన పని లేదని, మనో ధైర్యంతో ముందుకు వెళ్దామని అటవీ అధికారులకు పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. పుంగనూరు నియోజకవర్గం, పులిచెర్ల మండలం, మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మాజీ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల అటవీ భూముల ఆక్రమణల మీద తన వద్ద ఉన్న నివేదికలు, వీడియోలు, ఇతర సమాచారం గురించి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సహచర మంత్రుల వద్ద పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. త్వరలోనే అన్ని వివరాలతో ఆక్రమణ విషయాన్ని వెల్లడిస్తామని చెప్పారు. ఇటీవల చిత్తూరు జిల్లా, ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం సందర్శించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా మంగళంపేట అటవీ ఆక్రమణలను పరిశీలించారు. అడవిలో వేసిన కంచె, సరిహద్దులను విహంగ వీక్షణం ద్వారా తెలుసుకున్నారు. ఈ క్రమంలో అటవీ భూములు, శాఖ ఆస్తులు పరిరక్షణ అంశంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షించారు.మంగళంపేట అటవీ భూముల అంశాన్ని అధికారులు వివరించారు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ (పి.ఓ.ఆర్.), ఛార్జ్ షీట్ దాఖలు చేశామని అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు. ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నామని, కోర్టులో కేసుల వివరాలు ప్రొడ్యూస్ చేశామన్నారు. పి.ఓ.ఆర్., విజిలెన్స్ నివేదిక వివరాలపై చర్చించిన ఉప ముఖ్యమంత్రి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు శాఖ వెబ్ సైట్ లో వెల్లడించాలి. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేయండి. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయి లాంటి వివరాలు ప్రజలకి తెలియాలి. చట్టం కఠినంగానే ఉంది అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉంది. చట్టం ప్రకారం ముందుకు వెళ్లాల్సిన విధి అధికార యంత్రాంగంపై ఉంది. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠిన చర్యలకి ఉపక్రమించండి. మంగళంపేట అటవీ భూముల వ్యవహారం చూస్తే చట్టం కఠినంగా ఉన్నా అమలు ఆ విధంగా లేకపోవడం మూలంగానే ఆక్రమణలు సాగాయి. మంగళంపేట సర్వే నంబరు 295, 296ల్లో ఉన్న అసలు భూమి విస్తీర్ణం ఎంత..? అది కాలానుగుణంగా ఎలా పెరిగింది అనేది కీలకమైన అంశం. సర్వే నంబర్లను సబ్ డివిజన్ చేసి, అటవీ భూములను ఓ ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఓ రకమైన భూ లెక్కలు, అండంగల్ లో మరో రకం భూ లెక్కలు కనిపిస్తున్నాయి. వెబ్ ల్యాండ్ నమోదులోనూ మతలబు ఉన్నట్టు కనిపిస్తోంది. ఇదంతా ఎలా జరిగింది..? ఎవరి ప్రమేయం ఉంది అనే అంశాలపై దృష్టి పెట్టాలి.

**న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని ముందుకు వెళ్ళాలి**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డిలు 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ అటవీ భూముల గురించి వారి అఫిడవిట్ లో తప్పుడు సమాచారం అందించారనే అంశం నా దృష్టికి వచ్చింది. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. న్యాయ నిపుణుల సలహా ప్రకారం ముందుకు వెళ్ళాలి. అలాగే భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 45.80 ఎకరాలు వాళ్ళ అధీనంలో ఉంటే, వెబ్ ల్యాండ్ లోకి వచ్చేసరికి ఆ భూమి 77.54 ఎకరాలుగా చూపారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది కూడా పరిశీలించాలి. మాజీ అటవీ శాఖ మంత్రి కుటుంబానికి అడవి మధ్యలో ఉన్న భూమి వారసత్వంగా వచ్చిందని చెబుతున్నారు. అసలు అడవి మధ్యలో వారసత్వ భూమి ఎలా వచ్చింది, ఈ భూమి ఎలా ఎప్పుడు చేతులు మారిందనేది తెలుసుకోవాలి. దీనిలో ఎవరి పాత్ర ఎంత అనే దానిపై నివేదికలు తయారు చేయండి.

# ప్రజలు మాడు పగలుగొట్టినా తీరు మారని జగన్‌రెడ్డి



● అసత్యాలతో పిపిపి వైద్య కళాశాలలపై అసంబద్ధ రాజకీయం ● ప్రభుత్వ కళాశాలల్లో రూ.20 లక్షలు ఫీజు పెట్టి నేడు మొసలి కన్నీరు ● కల్తీ మద్యం, కల్తీ లడ్డు, అవినీతి అక్రమాల నుండి దృష్టి మళ్లించడానికే కుటిల రాజకీయాలు ● ఇనుమడిస్తున్న ముఖ్యమంత్రి ఖ్యాతిపై రాజకీయ అక్కసు ● మాజీ సిఎం జగన్ దిగజారుడు రాజకీయాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వైద్య కళశాలల్లో వార్షిక ఫీజును సగం సీట్లకు రూ. 12 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నేడు విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ కార్యకర్తల్ని రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కల్తీమద్యం, కల్తీ తిరుపతి లడ్డు, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన జగన్రెడ్డి తన రాజకీయ ఉనికి కోసం పిపిపి వైద్య కళాశాలలపై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు.ముఖ్యంత్రిగా ఉన్న కాలంలో ఐదేళ్లు అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని సర్వశక్తులూ ఒడ్డినా...2024 ఎన్నికల్లో ప్రజలు జగన్రెడ్డి మాడు పగిలేలా తీర్పిచ్చినా మాజీ సీఎంకు జ్ఞానోదయం కలగలేదని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఒక ప్రకటనలో మండిపడ్డారు. విద్యారంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకె ళ్లాను... వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాను.. డిబిటితో పేదల కన్నుల్లో కాంతిని నింపాను..అని నిరంతరం బొంకిన జగన్రెడ్డికి రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన విషయాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలని మంత్రి సూచించారు.

**ముఖ్యమంత్రిపై అక్కసుతోనే...**

జగన్రెడ్డి హయాంలో అన్ని రంగాల్లో అదఃపాతాళానికి దిగజారడంతో రాష్ట్ర పునరుద్ధరణ శ్రీ నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజలు గత ఎన్నికల్లో ఎన్డీయేకు భారీ విజయాన్ని కట్టబెట్టారని మంత్రి సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు రేయింబవలు కృషి చేస్తున్నారని , దరిమిలా ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు వెల్లువలా రాష్ట్రానికొస్తున్నాయని, 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయని, దారితప్పిన అన్ని రంగాలు, వ్యవస్థలు గాడిన పడుతున్నాయని మంత్రి అన్నారు. వీటితో సిఎం శ్రీ చంద్రబాబు ఖ్యాతి మరింత ఇనుమడింపజేస్తోందని, ఈ ఒరవడి కొనసాగితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే తీవ్ర భయాందోళనలతో జగన్రెడ్డి దుష్టరాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి విమర్శించారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాల పూర్తి మద్దతుతో రాష్ట్రం అతివేగంగా ప్రగతివైపు పయనించడం సహించని జగన్ రెడ్డి రాజకీయ కుట్రలకు దిగజారుతున్నారని మంత్రి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, లేకున్నా చంద్రబాబు ప్రతి నిర్ణయం, ప్రయత్నం ప్రజోపయోగం కోసమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 10 ప్రభుత్వ వైద్య కళాశాలలకు పిపిపి పద్ధతిలో చేపట్టే నిర్ణయం కూడా ఈ కోవలోకే వస్తుందని మంత్రి అన్నారు. ఈ విషయంలో జగన్రెడ్డి అసత్య ప్రచారానికి ప్రజల్లో మద్దతు కనిపించలేదని ఆయన అన్నారు.

**తాడేపల్లి ప్యాలెస్లో ఎన్ని సంతకాలు?**

పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్న శ్రీ జగన్రెడ్డి ప్రజల మద్దతు లేకపోవడం తాడేపల్లి ప్యాలెస్లో ఎన్ని దొంగ సంతకాలు చేశారో చెప్పాలని మంత్రి నిలదీశారు. ప్రజల విచక్షణ, వివేకాలను అవమానించే విధంగా చేస్తున్న తన ప్రయత్నాలను ఇకనైనా జగన్రెడ్డి విరమించుకోవడం మంచిదని మంత్రి హితవు పలికారు.

**నాడు భారీగా ఫీజులు పెంచి నేడు మొసలి కన్నీరా?**

మున్నెడూ లేని విధంగా అధికారంలో ఉన్నప్పుడు సెల్ఫ్ ఫైనాన్సింగ్ అంటూ కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సగం సీట్లకు వార్షిక ఫీజును రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా ఎందుకు నిర్ణయించారో జగన్రెడ్డి సమాధానం చెప్పాలని మంత్రి నిలదీశారు. ఆ స్థాయిలో ఫీజులను పెంచడం ప్రైవేటీకరణ కాదా అని మంత్రి ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకొస్తానన్న ధీమాతో రూ.8,480 కోట్లతో 17 వైద్య కళాశాలల నిర్మాణాన్ని తలపెట్టి, దానిని ఒక అక్రమ సంపాదన మార్గంగా మలచుకోవడం జగన్రెడ్డి కుట్ర అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

**ఇకనైనా ప్రజలకు జగన్ జవాబు చెప్పాలి**

పిపిపి విధానంపై అసత్య ప్రచారం చేస్తున్న మాజీ సిఎం ఇకనైనా ప్రజలకు సమాధానం చెప్పాలని కొన్ని ప్రశల్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సంధించారు.

1) 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2025-26 నాటికి అదనంగా 2,550 ఎంబిబియస్ ప్రవేశాలు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారా లేదా?

2) ఇచ్చిన హామీకి భిన్నంగా మీ హయాంలో నాలుగేళ్లలో కేవలం 750 ప్రవేశాలు మాత్రమే ఎందుకు జరిగాయి?

3) అధికారం పోయాక కొత్త వైద్య కళాశాలల నిర్మాణం రెండు, మూడేళ్లలో జరుగదు...పలు సంవత్సరాలు పడుతుందని ఎందుకు మాట మార్చారు?

4) మీ హయాంలో నాలుగేళ్లలో కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే ఎందుకు ఖర్చు చేశారు?

5) మీ నిర్వాకాలతో కుదేలైన ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో మీ రీతిన నిర్మాణాలు చేపడితే కొత్త వైద్య కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయడానికి కనీసం 15 ఏళ్ల సమయం పడుతుందనడం వాస్తవం కాదా?

6) పిపిపికి, ప్రైవేటీకరణకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసం మీకు తెలుసా? లేదా?

7) మీ 15-20 ఏళ్ల ప్రణాళికకు భిన్నంగా 2-3 ఏళ్లలో 10 వైద్య కళాశాలలను ఉనికిలోకి తేవడానికి కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని చేపడితే మీకు అభ్యంతరం ఎందుకు?

# సారీ ...తప్పు చేశాను

● ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్
● ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు
● నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు..
● చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు
● రిటైర్ట్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రిటైర్ట్ ఐఎఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తాను చేసిన తప్పులకు సారీ చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. సర్వీసులో ఉండగా వారిపట్ల తాను అనుచితంగా ప్రవర్తించానని, అందుకు చింతిస్తున్నానని వీడియోలో పేర్కొన్నారు. ఆయన వీడియోలో మాట్లాడుతూ.. గతేడాది సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్‌కు గురయ్యాను. ఏం తప్పు చేశాననే అంశంపై తీవ్రంగా ఆలోచించా.. 30 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశా.. నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు.. చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు.. 2000-2004 వరకు గుంటూరు, విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశా.. గుంటూరు, విజయవాడకు చేసిన సేవలు నన్ను హీరోని చేశాయి, కానీ.. ఒక్క తప్పుతో హీరోగా ఉన్న నేను విలన్‌గా మారిపోయి.. సమాజం పెట్టిన టెస్టులో నేను ఫెయిల్ అయ్యాను. తప్పు చేశాననే భావనతోనే విఆర్ఎస్ కు అప్లయ్ చేశాను. 2020లో ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన సమయంలో.. ఏబీ వెంకటేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆఫీస్ నుంచి ఫైల్ వచ్చింది. నాకంటే ఏబీ వెంకటేశ్వరరావు ఐదేళ్ల సీనియర్ ఆఫీసర్.. డీజీపీ ఆఫీస్ ఫైల్ ప్రకారమే .. ఏబీవీపై చర్యలు తీసుకోవచ్చని చెప్పాను. ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో నేను చేసిన తప్పు అర్థమైంది.. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్ విషయంలోనూ తప్పు జరిగిందంటూ ఏబీ వెంకటేశ్వరరావు, కృష్ణకిషోర్‌కు క్షమాపణలు చెప్పారు.

## వెంకన్న భక్తుల మనోభావాలను మంటగలిపిన వైసీపీ

● కల్తీ నెయ్యిపై సిట్ దర్యాప్తులో వెలుగులోకి కీలక అంశాలు
● మోనో గ్లిసరైడ్ అనే ఎస్టర్ రసాయన పదార్థాలతో నెయ్యి తయారీ
: మాజీ మంత్రి ఉమామహేశ్వరరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ప్రసాదంలో కల్తీ జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరుగుతున్న సిట్ దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయని ఐదేళ్లలో దాదాపు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని బోలేబాబా ఓర్గానిక్స్, ఏఆర్ శ్రీ వైష్ణవి, మాల్ గంగా డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ కల్తీ నెయ్యిలో పాలు, వెన్నకు బదులుగా మోనో గ్లిసరైడ్ అనే ఎస్టర్ వంటి రసాయనాలు, పామాయిల్ కలిపారని, వాసన, రంగు కోసం వివిధ నూనెలు, రసాయనాలు వాడారని పేర్కొన్నారు. మాజీ ఈవో ధర్మారెడ్డిని సుమారు 10 గంటల పాటు విచారించగా, హైకమాండ్ ఒత్తిడి మేరకే కల్తీ నెయ్యి కొనుగోలు చేశానని అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, అయితే ఆ 'హైకమాండ్' ఎవరనేది మాత్రం వెల్లడి కాలేదని తెలిపారు. ఈ విషయంలో నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, తాడేపల్లి ప్యాలెస్ (జగన్మోహన్ రెడ్డి) అందరూ సిట్ ముందు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ ఖాతాలో రూ.4.69 కోట్లు జమ అయినట్లు సిట్ దర్యాప్తులో తేలిందని, ఈ నిధులు దేనికి ఉపయోగించారో బయటపడాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరాకామణిలో (హుండీ లెక్కింపు) కోట్ల రూపాయల విదేశీ డాలర్ల చోరీ జరిగిందని, విజిలెన్స్ అధికారులు 100 డాలర్లు పట్టుకుంటే, రికార్డుల్లో దానిని 9 డాలర్లుగా చూపించారని ఆరోపించారు. ఈ కేసులో నిందితుడైన సూపర్ వైజర్ రవికుమార్కు రాచమర్యాదలు చేసి 409ఐపీసీ (నమ్మకద్రోహం) కేసు పెట్టకుండా, బెయిలబుల్ సెక్షన్లతో 41%ూ% సీఆర్పీసీ నోటీసు ఇచ్చి విడుదల చేశారని ఆరోపించారు. కోర్టులో నిందితుడు, ఫిర్యాది కలిసి రాజీ పడ్డామని జాయింట్ మెమో ఇచ్చారని, లోక్ అదాలత్లో రాజీ చేయించారని, నిందితుడి కుటుంబ సభ్యులతో స్వామి వారికి బహుమతులు ఇప్పించారని, ఈ దోపిడీ వెనుక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు.వైవీ సుబ్బారెడ్డి, వైఎస్ రాజశేఖర రెడ్డి తోడల్లుడు అని ఆయన హైదరాబాద్లో వందల కోట్ల విలువైన ప్రభుత్వ హౌసింగ్ బోర్డు స్థలాలను కొట్టేసిన కేసుల్లో సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయి అని పేర్కొన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో ఆయన 6ముద్దాయిగా ఉండి, ఈడీ కేసు తర్వాత 5కి ప్రమోషన్ వచ్చిందని విమర్శించారు. దోపిడీ చేసిన వారే స్వామి వారికి బహుమతులు ఇస్తారంటే నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రూల్ నెంబర్ 159 నిబంధనను పాటించకుండా పత్రికా ప్రకటన లేకుండా ఆ బహుమతిని ఆమోదించారని ఆరోపించారు.నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) రూ. 5 వేలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా చంద్రబాబు నాయుడు పాలనలో భక్తుల విశ్వాసాలు, పవిత్రత కాపాడడానికి ఎన్నో చర్యలు తీసుకున్నారని తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మొదటి, రెండో దశల నిర్మాణం, సిమ్స్, బర్డ్స్ ఆసుపత్రులు, పద్మావతి విశ్వవిద్యాలయం, ఘాట్ రోడ్ల అభివృద్ధి, కాలినడక మార్గం ఆధునీకరణ, తిరుమలలో 24 గంటల విద్యుత్ సరఫరా, వృద్ధులు/దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వంటివి చేశారు. దాంతో పాటు కళ్యాణకట్టలో ఉచితంగా తలనీలాలు ఇచ్చే ఏర్పాట్లు చేశారు. ఆ రోజుల్లో అవినీతి లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. దోపిడీ చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి సహా అందరిని శిక్షించాలని, వారి ఆస్తులను రికవరీ ఆఫ్ రెవెన్యూ యాక్ట్ కింద స్వాధీనం చేసుకుని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తలలు నరుక్కుంటామన్న కరుణాకర్ రెడ్డి తలలు నరుక్కోకుండా స్వామి వారి భక్తులకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# టీటీడీ కల్తీ నెయ్యి కేసు...



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలేబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్టు ధర్మారెడ్డి బాంబు పేల్చారు.

Muthoottu Mini Financiers
MUTHOOTTU M MATHEW
నమోదిత కార్యాలయం: 65/623-కె, ముత్తూట్టు రాయల్ టవర్స్, కలూర్, కొచ్చి, కేరళ - 682017
CIN: U65910KL1998PLC012154 GSTIN: 37AABCM5994M1ZQ

సవరణ

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ పరిధిలోని శాఖల బంగారు ఆభరణాల వేలం కోసం, 04-11-2025 నాటి సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురించబడిన మా వేలం నోటీసును చూడండి. అనుకోకుండా, శాఖ వేలం తేదీని అసలు తేదీ 18-11-2025 అని పేర్కొనడానికి బదులుగా "వేలం తేదీ"గా తప్పుగా ప్రచురించారు. తదనుగుణంగా **శాఖ వేలం యొక్క సరైన తేదీ 18 నవంబర్ 2025, దీనిని దయచేసి గమనించండి మరియు పైన పేర్కొన్న వేలం నోటీసుతో పాటు చదవండి.** ఇతర నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

స్థలం: కలూర్,
తేది : 13/11/2025

అధీకృత అధికారి,
ముత్తూట్టు మినీ ఫైనాన్స్ లిమిటెడ్

## నిఘా వ్యవస్థను పటిష్ఠపరచాలి!

తాజాగా ఢిల్లీలో జరిగిన పేలుడుతో భద్రతా వ్యవస్థ మళ్ళీ చర్చలోకి వచ్చింది. భారతదేశం ప్రపంచ వేదికపై దూసుకుపోతున్న వేళ, దేశ భద్రతా వ్యవస్థ, నిఘా విధానాలు మరియు అత్యవసర సంసిద్ధతను అత్యంత పటిష్టంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఉగ్రవాదం ఒకటి. దేశ సరిహద్దుల నుండి అంతర్గత నగరాల వరకు ఉగ్రవాద బెదిరింపులు నిరంతరం పొంచి ఉన్నాయి. ఈ ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడానికి, వాటి మూలాలను ఛేదించడానికి, మన నిఘా వ్యవస్థలను మరియు రక్షణ యంత్రాంగాన్ని మరింత సాంకేతికతతో మరియు వ్యూహాత్మకంగా బలోపేతం చేయాలి.ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, ఉగ్రవాదం మరియు అంతర్గత అభద్రతలను దృష్టిలో ఉంచుకుంటే, దేశ భద్రతా వ్యవస్థ మరియు నిఘా విధానాలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ రాజధానులు, రద్దీగా ఉండే ప్రాంతాలు మరియు వ్యూహాత్మక స్థలాలలో భద్రతను పెంపొందించడం అత్యంత ముఖ్యం. ఇది కేవలం దాడులను నిరోధించడమే కాకుండా, పౌరులలో విశ్వాసాన్ని పెంపొందించడానికి కూడా సహాయపడుతుంది. నిఘా వ్యవస్థ అనేది భద్రతా చర్యలలో కీలక పాత్ర పోషిస్తుందిబీ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా నేరాలను ముందే గుర్తించి, నివారించవచ్చు. ఇందుకోసం దేశంలోని అన్ని ప్రధాన నగరాలలో, ముఖ్యంగా రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతాలు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్ మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్నత నాణ్యత గల సీసీటీవీ కెమెరాల నెట్వర్కు విస్తరించాలి. ఈ కెమెరాలు రాత్రి సమయాల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను రికార్డు చేసే సామర్థ్యం కలిగి ఉండాలి. రికార్డు అయిన వీడియో ఫుటేజ్ను నిరంతరం పరిశీలించడానికి మానవ శక్తి సరిపోదు కాబట్టి, కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణ వ్యవస్థలను ఉపయోగించాలి. ఈ వ్యవస్థలు అనుమానాస్పద వస్తువులను, అసాధారణ కదలికలను లేదా వ్యక్తులను గుర్తించగలగాలి. ముఖ్యంగా, ముఖ గుర్తింపు సాంకేతికతను దుర్వినియోగం కాకుండా, అత్యవసర సమయాలలో నిందితులను త్వరగా గుర్తించడానికి వినియోగించాలి. అంతేకాకుండా, వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాలు, రైల్వే భద్రతా దళం, జాతీయ దర్యాప్తు సంస్థ వంటి భద్రతా సంస్థల మధ్య నిఘా సమాచారం తక్షణమే పంచుకునేందుకు ఒక కేంద్రీకృత వేదిక ను ఏర్పాటు చేయడం ద్వారా సమాచార సమన్వయాన్ని సాధించాలి.

నిఘాతో పాటు, భౌతిక భద్రత మరియు ముందస్తు ప్రణాళికలు అత్యవసరం. ప్రధాన నగరాల్లోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు ఆధునిక స్కానింగ్ పరికరాలను సరిహద్దుల్లో మరియు సున్నితమైన ప్రాంతాల ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేయాలి. అలాగే, పాత మరియు అనుమానాస్పద వాహనాలను గుర్తించడానికి పోలీసులకు ప్రత్యేక అధికారాలు కల్పించాలి. నిఘా సంస్థలు మానవ గూఢచారాన్ని పెంచి, భూగర్భ కార్యకలాపాల గురించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లో మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసే గూఢచార నెట్వర్కు మరింత బలోపేతం చేయాలి.

భద్రతా చర్యలలో ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. పోలీసులు మరియు ప్రజల మధ్య సహకారాన్ని పెంచేందుకు 'కమ్యూనిటీ పోలీసింగ్' కార్యక్రమాలను ప్రోత్సహించాలి. 'అనుమానం వస్తే ఫిర్యాదు చేయండి' అనే విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా పౌరులు అసాధారణ విషయాలను ధైర్యంగా అధికారులకు తెలియజేస్తారు. ఇక, ఎలాంటి దాడి జరిగినా, భద్రతా దళాలు మరియు అత్యవసర వైద్య సేవలు తక్షణమే స్పందించేలా శిక్షణ ఇవ్వాలి. దీని కోసం ప్రతి నగరంలో అత్యవసర పరిస్థితుల కోసం ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలి. మొత్తం మీద, దేశ భద్రత అనేది ఒక నిరంతర ప్రక్రియ. పటిష్టమైన నిఘా వ్యవస్థ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన గూఢచార సేకరణ మరియు ప్రజల భాగస్వామ్యంబీఈ నాలుగు అంశాలను సమన్వయం చేసుకున్నప్పుడే భారతదేశం తన భద్రతను పటిష్టం చేసుకోగలుగుతుంది. ఈ భద్రతా వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వాలు, భద్రతా సంస్థలు మరియు పౌరులు కలిసికట్టుగా పనిచేయడం ఈ దేశానికి ఎంతో అవసరం. ఉగ్రవాదాన్ని నిరోధించడంలో మరియు భద్రతను పెంపొందించడంలో సాంకేతిక నిఘా కీలక పాత్ర పోషిస్తుంది. నేడు, అనుమానాస్పద కదలికలను, వస్తువులను మరియు వ్యక్తుల కార్యకలాపాలను గుర్తించడానికి నగరాలలో రద్దీగా ఉండే ప్రాంతాలలో, ప్రధాన రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు మరియు మతపరమైన కేంద్రాలలో కృత్రిమ మేధస్సు ఆధారిత సీసీటీవీ విశ్లేషణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ఈ ఏఐ వ్యవస్థలు కేవలం రికార్డ్ చేయడమే కాకుండా, అసాధారణ ప్రవర్తనను లేదా నిషేధిత వస్తువులను తక్షణమే గుర్తించి భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేయగలగాలి. సరిహద్దుల్లో, ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో, ఆకాశ మార్గంలో అక్రమ ప్రవేశాలను పర్యవేక్షించడానికి అత్యాధునిక డ్రోన్ నిఘాను మరియు జియోస్పేషియల్ టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాలి. దీని ద్వారా ఉగ్రవాదులు లేదా అక్రమ వ్యక్తులు దేశంలోకి చొరబడే ప్రయత్నాలను ముందే పసిగట్టవచ్చు. రక్షణ మరియు సంసిద్ధత విషయంలో స్వయం సమృద్ధి సాధించడం చాలా ముఖ్యం. భద్రతా వ్యవస్థలకు, ముఖ్యంగా సరిహద్దు రక్షణకు అవసరమైన అధునాతన ఆయుధాలు, నిఘా పరికరాలు మరియు సమాచార వ్యవస్థల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గించాలి. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశీయ రక్షణ పరిశ్రమను బలోపేతం చేసి, మన అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను మరియు పరికరాలను స్వయంగా తయారుచేయాలి. దీని వలన రక్షణ సమాచారం గోప్యంగా ఉండటంతో పాటు, ఆపద సమయంలో విడి భాగాల కొరత సమస్య ఉండదు. అలాగే, పరిశోధన మరియు అభివృద్ధి కోసం నిధులు పెంచడం ద్వారా భవిష్యత్తులో రాబోయే బెదిరింపులను ఎదుర్కోవడానికి కొత్త పరిష్కారాలను కనుగొనవచ్చు. ఉగ్రవాద నిరోధం మరియు భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, వివిధ భద్రతా సంస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకం. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా), రాష్ట్రాల పోలీసులు, జాతీయ దర్యాప్తు సంస్థ వంటి సంస్థలు సేకరించిన సమాచారాన్ని తక్షణమే, నిరంతరంగా పంచుకోవడానికి ఒక కేంద్రీకృత వేదికను నెలకొల్పాలి. సాంకేతిక సమాచారంతో పాటు, మానవ గూఢచారం కూడా ఉగ్రవాద కుట్రలను, ముఖ్యంగా అంతర్గత అభద్రతలను ముందే పసిగట్టడానికి చాలా అవసరం. ఈ వ్యవస్థలను మరింత బలపరిచి, క్షేత్రస్థాయిలో ఉగ్రవాదానికి మద్దతుగా జరిగే కార్యకలాపాలను, ఆర్థిక లావాదేవీలను పసిగట్టే సామర్థ్యాన్ని పెంచాలి. భద్రతా వ్యవస్థ అత్యవసర పరిస్థితులకు సంసిద్ధంగా ఉండాలి. ఉగ్రదాడి లేదా ఏదైనా తీవ్రమైన సంఘటన జరిగినప్పుడు సైన్యం, పోలీసు దళాలు, వైద్య సేవలు మరియు అగ్నిమాపక దళాలు కలిసికట్టుగా, వేగంగా స్పందించడానికి తరచుగా ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ బెదిరింపుల నేపథ్యంలో, ప్రభుత్వ వ్యవస్థలను రక్షించడానికి, సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ భద్రతా నిపుణులను నియమించడం మరియు జాతీయ సైబర్ రక్షణ కేంద్రాన్ని బలోపేతం చేయడం అత్యంత అవసరం. ఈ సమగ్ర విధానాలు, నిఘా, రక్షణ, ఉగ్రవాద నివారణ మరియు సంసిద్ధతలో భారతదేశాన్ని మరింత పటిష్టంగా ఉంచుతాయి. సమకాలీన బెదిరింపులు, ముఖ్యంగా ఉగ్రవాదం మరియు అంతర్గత అభద్రతలను ఎదుర్కోవడానికి, భారతదేశం తన భద్రతా వ్యవస్థను తక్షణం బలోపేతం చేయాలి. పటిష్టమైన నిఘా కోసం కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికత మరియు విస్తృత సీసీటీవీ నెట్వర్క్ అత్యంత అవసరం. అదే సమయంలో, క్షేత్రస్థాయి మానవ గూఢచారాన్ని బలపరచడం, వివిధ భద్రతా ఏజెన్సీల మధ్య తక్షణ సమాచార సమన్వయం ఉండేలా చూడటం కీలకం. రక్షణలో స్వయం సమృద్ధి సాధిస్తూ, సరిహద్దు భద్రతను పటిష్టం చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితులకు తగిన కార్యాచరణ ప్రణాళికతో కూడిన సంసిద్ధతను మెరుగుపరచాలి. ఈ సాంకేతిక, వ్యూహాత్మక మరియు సహకార చర్యలను ఏకకాలంలో అమలు చేయడం ద్వారా మాత్రమే భారతదేశం తన జాతీయ భద్రతను పటిష్టం చేసుకోగలుగుతుంది, తద్వారా పౌరులలో భద్రతా విశ్వాసాన్ని పెంపొందించవచ్చు.




# కులోన్మాదంతో అభివృద్ధికి ఆటంకం...

● కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఇదే తరహా ధోరణి ● కులానికి బలమైన పునాదులు పెకిలించే ప్రయత్నాలు ● ప్రజాస్వామ్య స్ఫూర్తి విస్తరించకుండా, అభివృద్ధి ఫలాలు ● నూతన ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాక కులమత భేదాలు వీడాలి ● సామాజిక ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపుదిద్దుకొనేలా అడుగులు పడాలి



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

భారతీయ సమాజంలో సర్వాంతర్యామి భగవంతుడు కాదు.. కులం అంటారు ప్రఖ్యాత చరిత్రకారుడు బిపిన్ చంద్ర. మనదేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కులం ఆవరించి ఉండటం ఓ చేదు వాస్తవం. కుల సమస్య ఈ దేశంలో ఉన్న రూపంలో ప్రపంచంలో మరెక్కడా లేదు. భారతదేశంలో కులానికి బలమైన పునాదులు ఉన్నాయి. వాటిని పెకిలించే ప్రయత్నాలు గతంలో, ప్రత్యేకించి జాతీయోదయ్యమ సమయంలో చిత్తశుద్ధితో జరిగాయి. కులజాడ్యం, కులాధిక్యత, కులాల కట్టుబాట్ల వల్ల భారత సమాజానికి జరిగిన చెరుపును మాటల్లో చెప్పలేం. అనేక శతాబ్దాల పాటు భారత సమాజంలో కులం సామాజిక అనైక్యతకు, సమాజ విచ్ఛిన్నానికి కారణం అయింది. జాతీయ సమైక్యతాభావం వికసించకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తి విస్తరించకుండా, అభివృద్ధి ఫలాలు అందరికీ చెందకుండా 'కులం' అడ్డుపడింది. కులం మనుషుల మధ్య అడ్డుగోడల్ని నిట్టనిలువుగా కట్టింది. 1950లో రాజ్యాంగ చట్టం అమలులోకి రాకముందే దేశంలో కుల ప్రభావాన్ని తగ్గించేందుకు, కులాధిపత్య ధోరణుల్ని అరికట్టడానికి, కులాల మధ్య సానుకూల వాతావరణం పెంచడానికి అనేక ఉద్యమాలు జరిగాయి. ముఖ్యంగా జాతీయోద్యమం, హేతువాద ఉద్యమాలతోపాటు, బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, దివ్యజ్ఞాన సమాజం వంటి సంస్థలు, సంఘ సంస్కర్తలు ఎంతో కృషి సల్పారు. కొన్ని ఫలితాలు కూడా సాధించారు. దాంతోపాటు.. దేశంలో పారిశ్రామిక, వ్యవసాయ విప్లవాలు వచ్చాక కొంత మార్పు వచ్చింది. నూతన ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాక కులమత భేదాలు లేకుండా ప్రజలు కలసి మెలసి పనిచేసే వాతావరణం నగరాలు, పట్టణాలలో చాలావరకు ఏర్పడింది. దేశ స్వాతంత్ర్యం తర్వాత అన్ని రంగాలలో అమలు కావాల్సిన ప్రజాస్వామ్య స్ఫూర్తి వ్యక్తుల స్వార్థంతోను, రాజకీయ పార్టీల అధికారదాహంతోను మృగ్యంగా మారింది. మన రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థ.. రాజ్యాంగకర్తలు ఆశించిన విధంగా విజయవంతం కాకపోవడానికి.. అది సామాజిక ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపుదిద్దుకోలేకపోవడమే కారణం అని చెప్పాలి. విపులంగా చెప్పాలంటే మన రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాజిక న్యాయం లేకుండా పోయింది. అనేక దశాబ్దాలపాటు దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోను అణగారిన కులాలకు రాజ్యాధికారంలో సముచితమైన భాగస్వామ్యం లేకుండాపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు సంబంధించినంతవరకు 1982లో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన నందమూరి తారకరామారావు అగ్రకులానికి చెందినప్పటికీ.. తన తెలుగుదేశం పార్టీ తరపున అంతకు ముందెన్నడూలేని స్థాయిలో బలహీనవర్గాలకు రాజకీయపరమైన అవకాశాలు కల్పించారు. బలహీనవర్గాలకు పార్టీ టిక్కెట్లు పెద్దసంఖ్యలో ఇచ్చారు. స్థానిక సంస్థలలో తొలిసారిగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించి.. బీసీల రాజకీయ సాధికారతకు నాంది పలికి చరిత్ర సృష్టించారు. అయినప్పటికీ.. ఎన్.టి. రామారావు మీద రాజకీయ ప్రత్యర్థులు కుల ముద్ర వేయడానికి వెనుకాడలేదు. ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా కారంచేడులో జరిగిన దళితుల ఊచకోత సంఘటనను ప్రత్యర్థులు రాజకీయంగా వాడుకొన్నారు. దళితుల హత్యాకాండలో అందరూ అగ్రకులస్థులే ఉండటంతో రాష్ట్రంలో కులచిచ్చును రాజేశారు. అదేవిధంగా ఇద్దరు వ్యక్తులు.. వంగవీటి మోహనరంగా, దేవినేని నెహ్రూల మధ్య ఉన్న వ్యక్తిగతమైన ఆధిపత్య పోరుకు అనివార్యంగా రాజకీయ రంగు పులుముకొంది. వంగవీటి రంగా పాశవిక హత్య దరిమిలా నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అందులోకి ఎన్.టి. రామారావును, నారా చంద్రబాబు నాయుడును సైతం లాగారు. రంగా హత్యకు కుట్ర పన్నింది చంద్రబాబు నాయుడేనన్న ఆరోపణను ఆయన రాజకీయ ప్రత్యర్థులు ఇప్పటికీ తరచుగా ఓ తురుపు ముక్కగా వాడుతుంటారు. రంగా హత్యానంతరం జరిగిన విధ్వంసకాండ రాష్ట్రచరిత్రలో ఓ చీకటి అధ్యాయం. ఈ సంఘటనను కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మలుచుకొని అధికారంలోకి వచ్చింది. కానీ, రంగా కుటుంబీకులకు, ఆయన సామాజికవర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సముచిత న్యాయం చేయలేదు. 1994 నాటికి తెలుగుదేశానికి దూరమైన కాపు సామాజికవర్గం మళ్లీ ఎన్టీఆర్కు మద్దతు పలికింది. కాగా, 1992లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండగా గుంటూరు జిల్లా చుండూరులో దళితులపై నరమేధం జరిగింది. బాధితులు దళితులు కావడం, నిందితులు అగ్రకులస్థులు కావడంతో సహజంగానే కులాల మధ్య అగాధం ఏర్పడింది. ఆ కుల ఘర్షణల వల్ల నష్టపోయింది ఆయా కులాలవారైతే.. బాగుపడింది మాత్రం కొందరు రాజకీయ నాయకులు మాత్రమేనన్నది ఓ చేదువాస్తవం. బాధితులకు అండగా నిలబడి న్యాయం జరిగేవరకు కులసంఘాలు పోరాడితే తప్పుపట్టాల్సిన అవసరం లేదు. కానీ ఆ సంఘటనలకు కులం రంగు పులిమి కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకోవడం బాధాకరం. కులాలను ఓటు బ్యాంకులుగా చూసే వైఖరిని దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు చాలా రోజులుగా ఓ వ్యూహంగా మార్చుకొన్నాయి. దాంతో, ఒక్కో కులం నుంచి పదుల సంఖ్యలో స్వయం ప్రకటిత నాయకులు తయారవుతున్నారు. ఎన్నికల సమయంలో వారు ప్రెజర్ గ్రూప్స్ గా తయారై రాజకీయ పార్టీలను బ్లాక్మెయిల్ చేస్తున్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతో ఈ కుల నాయకులు వాట్సాప్ గ్రూప్లు ఏర్పాటు చేసుకొంటున్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొన్నా.. దానిని కులం కోణం నుంచి చూసి కామెంట్లు చేయడం, తమ కులస్థుల్ని రెచ్చగొట్టడం వారికి సర్వసాధారణంగా మారింది. టీవీఛానెళ్లు, యూట్యూబ్ చానెళ్లు తామరతంపరగా పుట్టుకురావడంతో.. సదరు చానెళ్లు రాష్ట్రంలో ఏదైనా సంఘటన జరిగితే.. దానికి రాజకీయ పార్టీల ప్రమేయం లేకపోయినా... కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తులను పిలిచి డిబేట్లల్లో కూర్చోబెడుతున్నారు. సదరు కుల నాయకులు హేతుబద్ధత లేకుండా.. తామేదో కులాన్ని ఉద్ధరిస్తున్నట్లు మాట్లాడటం అందరూ ఇటీవల గమనిస్తూనే ఉన్నారు. ఈ కుల మేధావులు, కుల ప్రతినిధులు ఎంత దూరం వెళుతున్నారంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏవిధంగా పరిపాలించాలో, ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలో సోషల్ మీడియా ద్వారా వారు నిర్దేశిస్తున్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ విషయంలో కూడా, ఆయన ప్రతి కదలిక, ప్రతి మాట తాము చెప్పినట్లే జరగాలన్నట్లుగా.. లేకుంటే కులద్రోహిగా పరిగణిస్తామన్నట్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆ మధ్య హిందూపురం శాసనసభ్యుడు, సినీహీరో నందమూరి బాలకృష్ణ, మరో సినీహీరో చిరంజీవిల మధ్య ఏర్పడిన స్వల్ప వివాదంలోకి ఈ కులోన్మాదులు దూరిపోయారు. వాళ్లిద్దరి ప్రమేయం లేకుండానే వీరు సవాళ్లు, ప్రతిసవాళ్లతో సోషల్ మీడియాలో రెచ్చిపోయారు. నిజానికి సోషల్ మీడియాలో జరిగే ఈ కులాల సమరాల జాడ్యం తెలంగాణలో లేదు. ఆంధ్రప్రదేశ్లోనే ఎక్కువగా కనిపిస్తోంది. ఎంతో సున్నితమైన అంశంగా, కులాల మధ్య వైషమ్యాలను పెంచడం నేరంగా భావించే ప్రధాన స్రవంతి మీడియా కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషించడం ఆశ్చర్యం. తాజాగా, నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన ఓ సంఘటనలో ప్రధాన పార్టీకి చెందిన మీడియా అత్యంత బాధ్యతారహితంగా ప్రవర్తించింది. ఇద్దరు వ్యక్తుల మధ్య చోటు చేసుకొన్న వివాదం చివరకు దారుణ హత్యకు దారితీసింది. ఈ సంఘటనను కొందరు కుల నాయకులు, ప్రధాన ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యవహరించిన తీరు అమానుషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి కులం రంగు పూయడం, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ను రెచ్చగొట్టాలని ప్రయత్నించడం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నట్లు స్పష్టంగానే అర్థం అవుతోంది. ఓ వైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం, పరిశ్రమల్ని రప్పించడానికి ఎంతో ప్రయాసపడుతున్నారు. శాంతిభద్రతలు సవ్యంగా ఉన్నచోటనే పారిశ్రామికాధిపతులు తమ సంస్థలు ప్రారంభిస్తారు. రాజకీయ అస్థిరత, అనిశ్చితి, రౌడీయిజం ఉండే చోటుకు ఎవ్వరు రారు. ఈ వాస్తవం చంద్రబాబు నాయుడుకు తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో! ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కుల, మత ఘర్షణలకు తావులేకుండా పోయింది. 2014-2019 మధ్య ఐదేళ్లలో గానీ, గత 16నెలల్లో గానీ ప్రజల మధ్య కులపరమైన విభేదాలు లేవు. ముఖ్యంగా విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఖరారైనప్పట్నుంచీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొన్ని అవాంఛనీయ ధోరణులు మొదలైన సంకేతాలు వెలువడుతున్నాయి. కొన్ని శక్తులు తమకు అడ్డూ అదుపు లేనట్టు రెచ్చిపోతున్నాయి. ఇటువంటి ధోరణులను ఆదిలోనే తుంచి వేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఇంతకుముందే చెప్పినట్లు కుల ఘర్షణల వల్ల ఏ కులమూ లాభపడలేదు, స్వార్థపర శక్తులు తప్ప. కులాల ప్రతినిధులు అధికార పార్టీని శాసించాలనుకోవడం, తాము చెప్పినట్టుగానే పరిపాలించాలనుకోవడం అవివేకం. కులం ముసుగేసుకొని వ్యక్తిగత లాభం పొందాలనుకొనే శక్తులను రాజకీయ పార్టీలు ఆమడదూరం పెట్టాల్సిందే! లేకుంటే కొందరు తాత్కాలిక ప్రయోజనాలు పొందవచ్చునేమో గానీ రాష్ట్రానికి, కులాలకు దీర్ఘకాలంలో జరిగేది నష్టమే.

# రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతున్న సిఐఐ సదస్సు

● పరిశ్రమల స్థాపనకు అనుకూల మైన వాతావరణం ● భారీగా పెట్టుబడులను ఆకర్షించే పనిలో సిఎం చంద్రబాబు ● అదే బాటులో పలు దేశాలు పర్యటించి వచ్చిన మంత్రులు ● రూ.9.76లక్షల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు షురూ ● కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషితో పారిశ్రామిక పథాన రాష్ట్రం



వాసంశెట్టి సుభాష్
ఏపి కార్మిక మంత్రి
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం.. ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ కృషి,పట్టుదలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఎంతో అనుకూల మైన వాతావరణానికి మరోసారి విశాఖ సిఐఐ సదస్సు వేదిక కాబోతోంది. ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకురావడానికి చూస్తోంది. దీనిలో భాగంగానే భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. పారిశ్రామికవేత్తలను ఒప్పించడానికి ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా ఏపీ ప్రభుత్వం నుంచి భూముల కేటాయింపుతో పాటు రాయితీలు వంటివి ప్రకటిస్తోంది. రాష్ట్రం వైపు పారిశ్రామికవేత్తల చూపు మరోవైపుతిరిగొస్తున్న ఇండస్ట్రియల్ దిగ్గజాలతో విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుతో ఆంధ్రప్రదేశ్ దశ మారనుంది .రూ.9.76లక్షల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దశ, దిశను మార్చే చారిత్రక ఘట్టానికి విశాఖపట్నం వేదిక కానుంది. గత 17 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషి ఈ నెల 14, 15 తేదీల్లో ఆవిష్కృతం కానుంది.

**చారిత్రక వేదికగా విశాఖ సదస్సు :** "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ వారం ఒక ప్రత్యేక వారంగా నిలవనుంది. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్యంతో జరగనున్న సదస్సు, రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోంది. ఇది గత వై.ఎస్ జగన్ రెడ్డి ప్రభుత్వంలా అంకెల గారడీతో చేసే సమ్మిట్ కాదు. ప్రతి కంపెనీతో ముందుగానే నేరుగా చర్చించి, పూర్తి అవగాహనతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు గత మూడు నెలలుగా మంత్రులు వివిధ దేశాల్లో పర్యటించి, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేశ్ పర్యటనలు, రోడ్షోలు పెట్టుబడిదారుల్లో రాష్ట్రంపై బలమైన నమ్మకాన్ని కలిగించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించి వారిని ఏపీకి ఆహ్వానించారు. ఆ ప్రయత్నాల ఫలితాలను ఇప్పుడు విశాఖ సదస్సులో చూడబోతున్నాం". సదస్సు ద్వారా సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు కుదరనున్నాయి. తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించడం గొప్ప పరిణామం.. సుమారు 20 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరుకానుండటం, ఆంధ్రప్రదేశ్పై ప్రపంచ పెట్టుబడిదారులకు తిరిగి విశ్వాసం ఏర్పడిందనడానికి సంకేతమనే చెప్పాలి.

గతంలో జగన్ కూడా గ్లోబల్ ఇన్వెస్టెంట్ సమ్మిట్ పేరుతో డ్రామాలు ఆడారు. రూ.13 లక్షల కోట్ల ఒప్పందాలు అన్నాడు, అందులో రూ.9 లక్షల కోట్లు బినామీ ఒప్పందాలే. మిగిలినవి ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. కాలేజీ విద్యార్థులకు కోట్లు వేసి, బ్రోచర్లనే ఒప్పందాలుగా చూపించారు,

**విధ్వంసం నుంచి అభివృద్ధి వైపునకు ప్రయాణం :** "యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖను ఐటీ, ఏఐ హబ్గా మారుస్తున్నార. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పాలసీతో కొత్త వెలుగులు నింపుతున్నారు. చంద్రబాబు దార్శనికత వల్లే కొన్ని ఉత్తరాంధ్ర జిల్లాల కన్నా రాయలసీమ జిల్లాల జీడీపీ పెరిగింది. విశాఖ, అనంతపురం, కర్నూలు, గన్నవరం వంటి ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇది కేవలం చంద్రబాబు, లోకేశ్ కృషి వల్లే సాధ్యమైంది. రాష్ట్రానికి వస్తున్న భారీ ప్రాజెక్టులలో "విశాఖలో టీసీఎస్ భవన నిర్మాణం పూర్తికావొచ్చింది. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ నిర్మించనుండగా, 1.80 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ కంపెనీలు రూ.1.35 లక్షల కోట్లతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాయి. అమరావతిలో ఐబీఎం, టీసీఎస్ క్వాంటం వ్యాలీని నెలకొల్పనున్నాయి. అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, పెట్టుబడుల వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనియతకు నిదర్శనం.

**పెట్టుబడులను అడ్డుకుంటున్న జగన్:** ఈ అభివృద్ధి యజ్ఞాన్ని, సీఐఐ సదస్సును పక్కదారి పట్టించేందుకే జగన్ ఈ నెల 12న పీపీపీ విధానంపై ధర్నాకు పిలుపునివ్వడం శోచనీయం. "విశ్వామిత్రుని యాగానికి మారీచులు ఆటంకం కలిగించినట్లు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడు. కానీ, రామలక్ష్మణుల్లా చంద్రబాబు, లోకేశ్ ఈ పెట్టుబడుల యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. పెట్టుబడులను ఆపడం జగన్ తరం కాదు. రాష్ట్రం ఇప్పుడే విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది"

**'స్పీడ్ఆఫ్ డూయింగ్బిజినెస్'కు నిదర్శనం :** సిర్మాఎస్జీఎస్టెక్నాలజీస్ రూ.1,595 కోట్లతో రాష్ట్రంలో పీసీబీ తయారీ యూనిట్ పెట్టడంవల్ల"ఈ ప్రాజెక్టుతో 2,170




మంది స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమలకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులను వేగంగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. 'మాకు వేగం కావాలి, అందుకే ఏపీని ఎంచుకున్నాం' అనిసిర్మా ఎండీ జేఎస్ గుజ్రాల్ చెప్పడమే మంత్రి లోకేశ్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదానికి నిదర్శనం. ఆర్థిక, పారిశ్రామిక ప్రగతి తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గతంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పారిశ్రామిక వేత్తలతో ఇప్పటికే సంప్రదింపులు కొనసాగుతుండగా, మరోవైపు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు రాబట్టేలా కసరత్తు జరుగుతోంది. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా విశాఖలో ఐటీ, కోస్తా తీరంలో పారిశ్రామిక వాడలు, తిరుపతి సహా రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పనపై నూతన ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర విభజన తొలినాళ్లలో అప్పటి టీడీపీ ప్రభుత్వం పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరిచింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో హెచ్సీఎల్ నుంచి మేధా టవర్స్, ఆటోనగర్లో సాఫ్ట్వేర్ టవర్స్, మల్లవల్లి, వీరపనేనిగూడెంలో భారీ పరిశ్రమలకు వందల ఎకరాలు కేటాయించింది. ఐటీ, స్టార్టప్ కంపెనీలకు అనేక ప్రోత్సాహకాలు కల్పించడంతోపాటు మౌలిక వసతులు, భవనాల ఏర్పాటుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించింది. కొండలు, గుట్టలను చదునుచేసి పారిశ్రామికవాడలుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ఆరంభం కాగా, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ మోకాలడ్డారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇచ్చిన భూములను కొల్లగొట్టేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మల్లవల్లి పారిశ్రామికవాడపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రముఖ వాహనాల తయారీ కంపెనీ అశోక్ లే ల్యాండ్ యూనిట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినా ప్రారంభించని దుస్థితి ఏర్పడింది. పార్లేఆగ్రో పరిశ్రమ పనులు మధ్యలోనే నిలిచిపోగా పారిశ్రామిక వేత్తలు చేతులెత్తేశారు. చంద్రబాబు ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను ఒప్పించి, రాయితీలు ఇచ్చి ఇక్కడ పెట్టించిన పరిశ్రమలు మూతపడేలా చేయడంలో వైఎస్సార్సీపీ సర్కారు విజయవంతమైంది.

(మిగతా రేపటి సంచికలో)



తేజస్విని
హైదరాబాద్

# అస్థిరతల మధ్య సుస్థిర దేశం భారత్!

● అత్యంత శక్తివంతమైన దేశంగా వేగంగా అభివృద్ధి ● అరుదైన పేలుడు సంఘటనల తరహా భద్రతాపరమైన అవాంతరాలు అయినా మొక్కవోని ధైర్యంతో ఉన్మాద ఘటనపై కఠిన చర్యలు ● ప్రాంతీయ శక్తిగా కాకుండా, ప్రపంచానికి విశ్వగురుగా మారుతున్న భారత్ ● మనదేశం చుట్టూ ఉన్న దేశాలలో అలవి కాని అల్లకల్లోలాలు

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా స్థిరంగా నిలుస్తోంది. పొరుగు దేశాలు తీవ్ర రాజకీయ, ఆర్థిక అస్థిరత మరియు నిరంతర సంక్షోభాలతో సతమతమవుతున్నప్పటికీ, భారత్ మాత్రం తన బలమైన ప్రజాస్వామ్యం, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ మరియు సాంస్కృతిక వైవిధ్యం అనే పునాదులపై అచంచలంగా నిలబడింది. తాజాగా ఢిల్లీలో జరిగిన అరుదైన పేలుడు సంఘటన వంటి భద్రతాపరమైన అవాంతరాలు సంభవించినా, అవి దేశం యొక్క సుదూర లక్ష్యాలను మరియు ఆశావాదాన్ని ఏ మాత్రం దెబ్బతీయలేవు. ఈ చిన్నపాటి సవాళ్లను దేశ భద్రతా యంత్రాంగాలు వెంటనే పరిష్కరించడం ద్వారా, ఈ సంఘటనలు దేశం యొక్క వ్యవస్థాగత బలాన్ని మరింత నిరూపిస్తాయి. ఈ నిరూపితమైన స్థిరత్వం మరియు ఆత్మవిశ్వాసంతో భారత్, ప్రాంతీయ శక్తిగా కాకుండా, ప్రపంచానికి విశ్వగురుగా మారే దిశగా ముందుకు సాగుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక ,మయన్మార్ వంటి దేశాలు తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభాలు, అల్లర్లతో అట్టుడికిపోతుంటే, వాటి మధ్యనున్న భారత్ మాత్రం ఓ శాంతి ద్వీపంలా స్థిరంగా, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో దూసుకుపోవడంపై పశ్చిమ మీడియా, అంతర్జాతీయ సంస్థలు ఆసక్తికరమైన కథనాలు రాస్తున్నాయి. ప్రముఖ అంతర్జాతీయ పత్రికలు, దక్షిణాసియాలో ఇంత అల్లకల్లోలం ఉన్నా భారత్ ఎలా నిలబడగలుగుతోందనే అంశాన్ని విశ్లేషించాయి.

**చుట్టూ దేశాల పరిస్థితి ఏంటి ? :** పాకిస్తాన్: పాకిస్తాన్ అనేక దశాబ్దాలుగా రాజకీయ అస్థిరత మరియు తీవ్ర ఆర్థిక సంక్షోభాల సుడిగుండంలో చిక్కుకుంది. ఇక్కడ ప్రభుత్వాలు తరచుగా మారడం, సైన్యం రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం, మరియు ప్రధానులు పదవీకాలం పూర్తి చేయలేకపోవడం సర్వసాధారణం అయ్యాయి. దీనికితోడు, వివిధ తీవ్రవాద గ్రూపుల కార్యకలాపాలు దేశంలో శాంతిభద్రతల సమస్యను మరింత జఠిలం చేస్తున్నాయి. దేశంలో నిరసనలు, ఆందోళనలు, మరియు హింసాత్మక సంఘటనలు పౌరుల సాధారణ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థికంగా చూస్తే, పాకిస్తాన్ చరిత్రలోనే అత్యంత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, దిగజారుతున్న కరెన్సీ విలువ, మరియు విదేశీ మారక నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడం ప్రధాన సమస్యలు. దేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి పదే పదే ఆర్థిక సహాయం (బెయిల్ అవుట్) కోసం అభ్యర్థించాల్సిన దుస్థితికి చేరుకుంది. ఈ రుణాలను పొందడం కోసం ఐ ఎం ఎఫ్ విధించే కఠినమైన షరతులు (ఉదాహరణకు, సబ్సిడీలను రద్దు చేయడం) ప్రజలపై మరింత భారం మోపుతున్నాయి, తద్వారా సామాజిక అశాంతి పెరుగుతోంది. ఈ అస్థిరతకు మూల కారణం ఏమిటంటే, ఇక్కడ పౌర ప్రభుత్వంపై సైన్యం మరియు ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాల నియంత్రణ ఎక్కువగా ఉండటమే. వ్యవస్థాగతమైన అవినీతి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం మరియు సంస్కరణల పట్ల సుముఖత లేకపోవడం ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చాయి. ముఖ్యంగా దేశంలో పరిశ్రమలు మరియు ఉపాధి అవకాశాలు మందగించడం వలన యువత నిరుద్యోగం పెరిగి, వీరు ప్రభుత్వాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీని పర్యవసానం ఏంటంటే, పాకిస్తాన్ భౌగోళిక రాజకీయంగా చాలా ముఖ్యమైన ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఈ అంతర్గత సమస్యల కారణంగా తన పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థ దిగుమతులపై (ముఖ్యంగా ఇంధనంపై) అధికంగా ఆధారపడటం, పాత అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయాల్సి రావడం అనే దుష్టచక్రంలో చిక్కుకుపోయింది. ఈ పరిస్థితి దేశంలో దీర్ఘకాలిక స్థిరత్వంపై తీవ్ర ప్రశ్నలు వేస్తోంది.

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ గత రెండు దశాబ్దాలుగా దుస్తుల పరిశ్రమ కారణంగా గణనీయమైన ఆర్థిక వృద్ధిని సాధించినప్పటికీ, దాని రాజకీయ వ్యవస్థ మాత్రం తీవ్ర అస్థిరత మరియు ప్రజాస్వామ్య ప్రమాదంలో ఉంది. గత సంవత్సరంలో జరిగిన ఒక ముఖ్యమైన సంఘటనలో, విద్యార్థులు మరియు పౌర సమాజం నేతృత్వంలో జరిగిన భారీ ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటు కారణంగా షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయింది. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, కొత్త ప్రభుత్వం భరోసా కలిగించాలేకపోవడం వల్ల రాజకీయ అస్థిరత ఏర్పడింది. దీని కారణంగా పౌరులలో, ముఖ్యంగా యువతలో, రాజకీయ వ్యవస్థపై విశ్వాసం తగ్గింది. ఈ నిరసనలు, పాలక పక్షం యొక్క నిరంకుశ ధోరణి మరియు పెరుగుతున్న జీవన వ్యయం పట్ల ప్రజల్లో పేరుకుపోయిన కోపాన్ని ప్రతిబింబించాయి. ప్రభుత్వ మార్పు తాత్కాలికంగా ఉపశమనం కలిగించినప్పటికీ, దేశంలో పూర్తిస్థాయి ప్రజాస్వామ్య పునరుద్ధరణ మరియు రాజకీయ స్థిరత్వం కోసం సవాళ్లు ఇంకా మిగిలి ఉన్నాయి. ఆర్థికంగా చూస్తే, బంగ్లాదేశ్ ప్రధానంగా వస్త్ర ఎగుమతులపై ఆధారపడి ఉంది. కోవిడ్ అనంతర ప్రపంచంలో మరియు అంతర్జాతీయ మాంద్యం కారణంగా ఈ రంగం కొంత ఒత్తిడిని ఎదుర్కొంది. పెరుగుతున్న ఇంధన ధరలు మరియు దిగుమతి బిల్లులు దేశం యొక్క విదేశీ మారక నిల్వలపై భారం మోపాయి. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, రాజకీయ అస్థిరత మరియు అనూహ్య మార్పులు విదేశీ పెట్టుబడులకు ఆటంకం కలిగిస్తున్నాయి. బంగ్లాదేశ్ యొక్క భవిష్యత్తు ఇప్పుడు రాజకీయ నాయకత్వం సుస్థిర ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంతవరకు పునరుద్ధరించగలుగుతుంది అనే దానిపై ఆధారపడి ఉంది. స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పాక్షికమైన ఎన్నికల నిర్వహణ, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడటం మరియు రాజకీయాల్లో సైన్యం జోక్యాన్ని నివారించడం వంటి చర్యలు దేశంలో దీర్ఘకాలిక శాంతి మరియు అభివృద్ధికి కీలకం. లేదంటే, అప్పుడప్పుడు జరిగే తిరుగుబాట్లు మరియు ప్రభుత్వ మార్పులు దేశ పురోగతికి అడ్డుగా నిలుస్తాయి.

(మిగతా రేపటి సంచికలో)

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



"కవిత్వం హృదయ భాష."
సిల్వియా ప్లాత్



"కళా స్వేచ్ఛ మానవ హక్కు."
బెంజమిన్ ఫ్రాంక్లిన్



"ప్రేమతో రాసిన పద్యం శాశ్వతం అవుతుంది."
ఎమిలి డికిన్సన్

# పేలుళ్ల బాధితులకు ప్రధాని పరామర్శ

- ఢిల్లీ పేలుడు కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం
- ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్
- భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ఆస్పత్రికి ప్రధాని
- పేలుడు వెనుక జైషే మొహమ్మద్ ఉన్నట్టు అనుమానాలు
- ఎఫ్ఎస్ఎల్ పేలుడుకు కారణంగా నిర్ధారణ
- ఎన్‌డిఏ ఆధారంగా మృతుల పోస్టుమార్టం పూర్తి



న్యూఢిల్లీ : ఢిల్లీ పేలుడు వెనుకున్న కుట్రదారులకు ప్రధాని నరేంద్ర మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కుట్రదారులను వదిలిపెట్టే సమస్యే లేదని, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే 'లోక్నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ (ఎల్ఎన్జేపీ) ఆసుపత్రి'కి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ తరువాత ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సీనియర్ అధికారులు, వైద్యులు బాధితుల పరిస్థితిని, అందిస్తున్న చికిత్స వివరాలను ప్రధానికి వివరించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉండగా ఈ పేలుడు జరిగింది. దీనితో ఆయన ఈ పేలుడుకు కారణమైన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ రోజు నేను చాలా బరువైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. మొన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన భయంకరమైన ఘటన అందరినీ తీవ్రంగా బాధపెట్టింది. బాధిత కుటుంబాల బాధను నేను అర్థం చేసుకున్నాను. ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టం. బాధ్యులను చట్టం ముందు నిలబెడతాం" అని గట్టిగా హెచ్చరించారు.సోమవారం సాయంత్రం రెడ్ఫోర్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో హ్యూందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది మరణించగా, ఇంకా అనేక మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధితులను పరామర్శించారు. కాగా, బాధితులు ఉన్న ఎల్ఎన్జేపీ ఆసుపత్రి చుట్టూ భద్రతాదళాలను మోహరించారు. అయితే ఢిల్లీ పేలుడు బాధితుల ప్రాథమిక పోస్టార్టం రిపోర్టులో కీలక విషయాలు బయటకు వచ్చాయి. పేలుడు ధాటికి చాలా మంది ఎముకలు విరిగిపోవడం, తలకు గాయాలు, ఊపిరితిత్తులు, చెవులు పాడయ్యాయని, చివరికి కడుపులోని పేగులు కూడా పగిలిపోయాయని పోస్టార్టంలో ఉంది. అంతేకాదు తీవ్రమైన రక్తస్రావంతో మరణాలు సంభవించాయని, పేలుడు ధాటికి శరీర భాగాలు చెల్లాచెదురుగా పడినట్లు అందులో పేర్కొన్నారు. మరోవైపు బుధవారం తెల్లవారుజామున ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)- కారు పేలుడుకు కారణమని భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఉన్ నబీ తల్లి డీఎన్ఏను సేకరించింది.ఢిల్లీ కారు పేలుడు వెనుక జైషే మొహమ్మద్ హస్తం ఉందనే అనుమానాలు ఉన్నాయి. అందుకే దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సమగ్ర దర్యాప్తు కోసం ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. కాగా, ఢిల్లీ పేలుడుపై చర్చించడానికి ప్రధాని మోదీ భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశానికి అధ్యక్షత వహించనున్నారు.పేలుడు వెనుకున్న కుట్రదారులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కుట్రదారులను వదిలిపెట్టే సమస్యే లేదని, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే ఎల్ఎన్జేపీ ఆసుపత్రి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ రోజు నేను చాలా బరువైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. మొన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన భయంకరమైన ఘటన అందరినీ తీవ్రంగా బాధపెట్టింది. బాధిత కుటుంబాల బాధను నేను అర్థం చేసుకున్నాను. ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టం. బాధ్యులను చట్టం ముందు నిలబెడతాం" అని గట్టిగా హెచ్చరించారు.ఈ తరువాత ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట



మెట్రో స్టేషన్ సమీపంలో కారు పేలుడు జరిగింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా, ఇంకా చాలా మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధితులను పరామర్శించారు. కాగా, బాధితులు ఉన్న ఎల్ఎన్జేపీ ఆసుపత్రి చుట్టూ భద్రతాదళాలను మోహరించారు.

**26/11 తరహా దాడులకు కుట్ర :** ఢిల్లీ పేలుడు ఘటన వెనుకున్న ఉగ్రవాదుల పెద్ద కుట్ర ఉందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తవ్వే కొద్దీ ఘటనకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే ఎల్ఎన్జేపీ ఆసుపత్రి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా ఉగ్రవాదులు 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు పథక రచన చేసినట్లు తెలుస్తోంది.మరోవైపు బుధవారం తెల్లవారుజామున ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)- కారు పేలుడుకు కారణమని భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఉన్ నబీ తల్లి డీఎన్ఏను సేకరించింది. అయితే ఢిల్లీ పేలుడు బాధితుల ప్రాథమిక పోస్టార్టం రిపోర్టులో కీలక విషయాలు బయటకు వచ్చాయి. ఉగ్రవాదులు ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి ప్రముఖ కట్టడాలను లక్ష్యంగా చేసుకున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

# 26/11 తరహా కుట్రకు ప్లాన్



- ఎర్రకోట పేలుడుకు 200 ఐఈడీల వినియోగం
- దేశ రాజధానిపై పెద్ద కుట్ర భగ్నం
- తవ్వే కొద్దీ వెలుగులోకి సంచలన విషయాలు
- పాక్ ఆధారిత ఉగ్ర ముఠా జైషే మహ్మద్ సంబంధాలు
- ఫోరెన్సిక్ పరీక్షల్లో కొత్త ఆధారాలు లభ్యం

న్యూఢిల్లీ : ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన వెనుక ఉగ్రవాదుల పెద్ద కుట్ర బయటపడుతోంది. దర్యాప్తు అధికారులు తవ్వే కొద్దీ ఘటనకు సంబంధించిన సంచలన వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదులు 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు పథక రచన చేసినట్లు తేలింది. వారి లక్ష్యంలో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి ప్రముఖ కట్టడాలు కూడా ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే పలు అనుమానితులను, నిందితులను విచారించిన అధికారులు, వారివద్ద నుంచి కీలకమైన సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. దాడి వెనుక పాక్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. వైద్యుల టెర్రర్ మాడ్యూల్గా పిలుస్తున్న ఈ గ్రూప్ ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా విధ్వంసకర దాడులకు సిద్ధమవుతోందని అధికార వర్గాలు తెలిపాయి.

200 ఐఈడీల తయారీ- భారీ బాంబు కుట్ర :దర్యాప్తు సంస్థల వివరాల ప్రకారం, టెర్రర్ మాడ్యూల్ జనవరి నెల నుంచే పథకం ప్రకారం పనిచేస్తోంది. అత్యంత శక్తివంతమైన సుమారు 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తేలింది. వీటిని ఉపయోగించి ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాలతో పాటు రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద భారీ పేలుళ్లకు పన్నాగం పన్నారు. ఈ ఉగ్రవాద ముఠా కేవలం రాజధానికే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా వరుస దాడులకు సిద్ధమవుతోందని సమాచారం.

2900 కిలోల పేలుడు పదార్థాల స్వాధీనం : టెర్రర్ మాడ్యూల్ నెట్వర్క్పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా చేసిన ఆపరేషన్లో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వంటివి సీజ్ చేశారు. ఈ పరిమాణం ద్వారా ఉగ్రవాదులు పెద్ద స్థాయిలో దాడులకు సిద్ధమైనట్లు స్పష్టమవుతోంది.ఎర్రకోట సమీపంలో పేలుడు జరిగిన ప్రదేశం నుంచి ఫోరెన్సిక్ నిపుణులు సుమారు 40 నమూనాలను సేకరించారు. వాటి విశ్లేషణలో అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు లభించాయని, అదనంగా మరొక అత్యంత శక్తిమంతమైన పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి.

ఎన్ఐఏ దర్యాప్తు- అన్ని కోణాల్లో విచారణ : ఢిల్లీ పేలుడు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ స్వీకరించింది. ఇందుకోసం 10 మంది అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు వివరాలను సేకరించి, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తోంది. నిందితుల ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఫండింగ్ మూలాలు, వారిని వెనకనుంచి నడిపిస్తున్న మాస్టర్మైండ్ గురించిన వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇంటెలిజెన్స్ బ్యూరోతో ఎన్ఐఏ చర్చలు : ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు వేగం పెంచేందుకు బుధవారం సాయంత్రం ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్, ఎన్ఐఏ డీజీ మధ్య కీలక భేటీ జరగనుంది. ఉగ్రవాద నెట్వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించిన దృష్ట్యా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధక చర్యలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు కేసు కేవలం ఒకే ఘటన కాకుండా, పెద్ద కుట్రలో భాగమని విచారణ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# నిఘా వైఫల్యమే పేలుడుకు కారణమా?

- ఢిల్లీలో బ్లాస్ట్ వెనుక ఏం జరిగిందని చర్చోపచర్చలు
- ఉగ్రదాడులకు ఈ దేశం ఇంకా ఓ వేదికగా మారుతున్న తీరు

న్యూఢిల్లీ : ఒక్క బ్లాస్ట్.. ఒకే ఒక్క బ్లాస్ట్.. అమాయక జనం ప్రాణాలు తీసింది. ఉగ్రదాడులకు ఈ దేశం ఇంకా ఓ వేదికేనని చూపింది. మన నిఘా వ్యవస్థలు, భద్రతా దళాల వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఢిల్లీ పేలుడు.. ఇప్పుడో ఎగ్జాంపుల్ కాదు. ముమ్ముందు మనం పసిగట్టేలోపే జరగబోయే ఘోరాలకు ఓ హెచ్చరిక. ఎన్ని స్ట్రైక్స్ చేసినా, ఎన్ని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం చేసినా.. అన్నిసార్లు ఉగ్ర కుట్రలను భగ్నం చేయడంలో మాత్రం.. మన భద్రతా వ్యవస్థలు ఫెయిలవుతున్నాయ్. అసలు.. ఢిల్లీలో బ్లాస్ట్ ఎలా జరిగింది? ఉగ్ర కుట్రని ఎందుకు భగ్నం చేయలేకపోయారు?ఎర్రకోట రక్తం కళ్లజూసింది.. రెడ్ ఫోర్ట్ ముందు నెత్తురు పారింది.. కాళ్లు, చేతులు, తలలు ఎగిరిపడ్డాయ్.. కారులో బాంబ్ బ్లాస్ట్తో ఒక్కసారిగా భయం.. ఎక్కడికక్కడ పరుగులు తీసిన జనం.. పేలుడు ధాటికి 22 వాహనాలు దెబ్బతిన్నాయ్. రెడ్ ఫోర్ట్ మెట్రో స్టేషన్ దగ్గర జనం వణికిపోయారు. ప్రశాంతంగా ఉన్న చాందినీ చౌక్లో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. చాలా ఏళ్ల తర్వాత.. ఢిల్లీని మళ్లీ ఓ బాంబ్ బ్లాస్ట్ భయపెట్టింది. సాక్షాత్తూ దేశ రాజధాని నడిబొడ్డున, రద్దీ ఏరియాలో అది కూడా ఎర్రకోట ముందే.. ఈ బ్లాస్ట్ జరిగింది.ఈ బాంబ్ బ్లాస్ట్ అంతా.. ఓ కారు చుట్టే తిరుగుతోంది. %ఐ%20 కారులో ఈ పేలుడు జరిగింది. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయ్. మొదట కారులో సిఎన్ జి ట్యాంక్ ఏదైనా బ్లాస్ట్ జరిగి ఉంటుందనుకున్నారు. కానీ అక్కడి పరిస్థితులు చూసిన వారికి అది బాంబ్ బ్లాస్ట్ అని తొందరగానే తెలిసిపోయింది. స్పాట్లోనే తొమ్మిది మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయ్. చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు.అయితే నవంబర్ పదో తేదీన రోజంతా ఉమర్ అనుమానాస్పదంగా కనిపించాడు. ఫరీదాబాద్లో అతడి సన్నిహితుల దగ్గర అదే రోజు 2900 కిలోల %×జుణ% మేకింగ్ మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అమ్మోనియం నైట్రేట్, డిటోనేటర్లు, వాకీ టాకీలు, ఓ ఏకే 47, పిస్టోల్, టైమర్స్ లాంటివన్నీ సీజ్ చేశారు. మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు. అందులో నలుగురు డాక్టర్లు ఉన్నారు. దీంతో తన ఉనికి తెలిసిపోతునుకున్నాడో లేదంటే ఎలాగైనా బ్లాస్టింగ్ ప్లాన్ వర్కవుట్ చేసి తీరాలనుకున్నాడో ఏమోగానీ.. ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డట్టుగా అనుమానిస్తున్నారు. పేలుడులో అమ్మోనియం నైట్రేట్ వాడినట్లు చెబుతున్నారు. అందుకే ఇంత తీవ్రత ఉందంటున్నారు ఫోరెన్సిక్ ఎక్స్ పర్ట్స్. డిఎన్ ఏ టెస్టుతో ఉమర్ చనిపోయాడా? లేదా? అనేది నిర్ధారించనున్నారు. ఇప్పటికే.. ఈ కేసుని ఎన్ఐఏకి అప్పగించింది కేంద్రం.ఢిల్లీ బ్లాస్ట్ గేమ్ అంతా ఈ ఐ20 కార్ చుట్టే తిరుగుతోంది. ఈ కారు చాంద్ నీ చౌక్ ఏరియాలో నవంబర్ 10న ఎక్కడెక్కడ తిరిగిందో సీసీ ఫుటేజ్ అంతా బయటికొస్తోంది. ఫరీదాబాద్, బర్దార్ పూర్ టూ చాందినీ చౌక్.. ఇలా బ్లాస్టుకు కొన్ని గంటల ముందు ఏం జరిగింది.? కారు ఎక్కడెక్కడి నుంచి వచ్చిందన్నది దూద్ కా దూద్.. పానీ కా పానీ మొత్తం తెలిసిపోయింది. పేలుడుకి వాడిన %ఐ%-20 కారు బర్దార్పూర్ నుంచి ఢిల్లీలోకి ఉదయం 8 గంటల 4 నిమిషాలకు ఎంటర్ అయింది. డే అంతా ఢిల్లీలో రకరకాల ఏరియాల్లో చక్కర్లు కొట్టింది.పేలుడు జరిగిన ఏరియాలో పార్కింగ్ ఏరియాలోకి ఐ20 కారు ఎంట్రీ అయింది. ఈ సీసీ ఫుటేజ్లో కారు నడిపే వ్యక్తిని డాక్టర్ ఉమర్గా ఐడెంటిఫై చేశారు. పార్కింగ్ ఏరియాలో సుమారు 3 గంటల పాటు కారు అక్కడే నిలిపి ఉంచారు.పార్కింగ్ ఏరియా నుంచి కారు బయటికి వచ్చింది. సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వైపు వెళ్లింది. అన్ని వాహనాలు ఫాస్ట్ గా వెళ్లినప్పటికీ ఈ కారు మాత్రం చాలా స్లోగా మూవ్ అయింది. బహుశా రెడ్ సిగ్నల్ పడేలా చూసుకుని ఉండొచ్చు. అనుకున్నట్లుగానే రెడ్ ఫోర్ట్ మెట్రో గేట్ నెంబర్ 1 దగ్గర రెడ్ సిగ్నల్ దగ్గర కారు ఆగింది.సిగ్నల్ దగ్గర ఆగిన కారులో ఒక్కసారిగా భారీ పేలుడు. హైడ్రోజన్ బాంబ్ పేలినప్పుడు ఎలాగైతే మష్రూమ్ షేప్ వస్తుందో అలాగే అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. వాహనాల శకలాలు ఎక్కడెక్కడో ఎగిరిపడ్డాయి. ఫైర్ సర్వీసెస్కు కాల్ వచ్చింది. ఏడు ఫైరింజన్లు, 15 అంబులెన్సులు స్పాట్కు చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని అంబులెన్సుల్లో ఎల్ ఎన్ జిపి హాస్పిటల్కు తరలించారు. అరగంట తర్వాత మంటలు అదుపులోకి వచ్చాయి. మొత్తం.. 9 మంది చనిపోయినట్లు ప్రకటించారు. ఎన్ ఎస్ జి, బాంబ్ స్క్వాడ్ ఘటనా స్థలానికి చేరుకున్నాయి. రెడ్ ఫోర్ట్ మెట్రో స్టేషన్ని నవంబర్ 13 వరకు మూసేస్తున్నట్లు ప్రకటించారు. ఇదీ ఓవరాల్ గా నవంబర్ 10న జరిగిన సీక్వెన్స్.ఢిల్లీలో 2011లో చివరిసారిగా బ్లాస్టింగ్ జరిగింది. 14 ఏళ్ల తర్వాత.. మళ్లీ ఇప్పుడు హార్ట్ ఆఫ్ ది సిటీలో.. అది కూడా టూరిస్టులు ఎక్కువగా ఉండే హిస్టారికల్ రెడ్ ఫోర్ట్ ముందు ఆత్మాహుతి దాడి అంటే మాటలు కాదు. తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం మామూలు విషయం కాదు. ఇప్పుడు ఆ రూట్లో సీసీ కెమెరాలన్నీ పరిశీలిస్తున్నారు. రాజధాని ఢిల్లీలో బ్లాస్ట్ తర్వాత.. దేశమంతా హైఅలర్ట్ ప్రకటించారు. నిజానికి కారులో సిఎన జికిట్ బ్లాస్ట్ అయితే మిగతా వాహనాలకు డ్యామేజ్ జరగదు. అంత తీవ్రత ఉండదు. కానీ ఇది అమ్మోనియం నైట్రేట్, డిటొనేటర్లతోనే తీవ్రత ఎక్కువ ఉందంటున్నారు. డాక్టర్ ఉమర్ మహ్మద్ పుల్వామాకు చెందిన వ్యక్తి. ఈ దాడి వెనుక జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ లింకులు ఉన్నాయని అనుమానిస్తున్నారు. కారు లాస్ట్ ఓనర్ పుల్వామాకు చెందిన తారిక్ను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. కారు ముగ్గురి చేతులు మారినా.. ఫస్ట్ ఓనర్ గురుగ్రామ్కు చెందిన సల్మాన్ పేరుపైనే రిజిస్ట్రేషన్ ఉంది. ఆ తర్వాత దేవేందర్ అనే వ్యక్తికి అమ్మాడు. అక్కడి నుంచి తారిఖ్కు చేరింది. దీంతో అందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదే కారులో ఉమర్ సహా మరో ముగ్గురి డెడ్ బాడీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు ఎవరు అన్నది కీలకంగా మారింది. ప్రయాణికులా.. లేదంటే ఇంకెవరు అన్న యాంగిల్ లో ఎంక్వైరీ నడుస్తోంది.ఢిల్లీ బ్లాస్ట్ తర్వాత జరుగుతున్న చర్చ ఒక్కటే. ఎందుకంటే.. ఓ చిన్న కారులో 30 నుంచి 50 కిలోల పేలుడు పదార్థాలు పెట్టుకుని ఢిల్లీ అంతా చక్కర్లు కొడుతుంటే.. ఒక్క చోట కూడా ఎందుకు పట్టుకోలేకపోయారు? కీలక ప్రాంతాల్లో ఎందుకు తనిఖీ చేయలేకపోయారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయ్. ఇది భారత్ని భయపెట్టే ఉగ్ర ప్రయత్నమనుకోవాలా? లేక.. ఉగ్ర కుట్రని పసిగట్టలేని నిఘా వైఫల్యమని ఊరుకోవాలా?ఎవరైనా నేరుగా దాడిచేస్తున్నారంటే.. ఎలాగోలా కష్టపడి దానిని అడ్డుకోవచ్చు. కానీ.. ఇలాంటి ఉగ్రదాడులు ఇంకా జరుగుతున్నాయంటే.. అది కచ్చితంగా నిఘా వైఫల్యమేననే వాదన గట్టిగా వినిపిస్తోంది. అయినా.. ఇండియాకు ఇదేమీ కొత్త కాదు. ఇలాంటి ఇంటలిజెన్స్ ఫెయిల్యూర్స్ గతంలో చాలానే ఉన్నాయ్. పుల్వామా అటాక్ దగ్గర్నుంచి పహల్గామ్ దాకా అన్నీ ఈ కోవలోకే వస్తాయ్. అక్కడక్కడ తనిఖీలు చేయడం, ఏమైనా దొరికితే సీజ్ చేయడం లాంటివి జరుగుతున్నా.. పక్కా నిఘా మాత్రం కొనసాగడం లేదన్నది.. ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన బ్లాస్ట్ చూశాక అర్థమైంది. ఈ పేలుడుతో.. ఉగ్రవాదులు ఎలాంటి సవాల్ విసిరారో అర్థం చేసుకోవచ్చు.మన దగ్గర ఎప్పుడు పేలుడు జరిగినా.. వెంటనే హై అలర్ట్ ప్రకటిస్తారు. అదే పెద్ద విచిత్రం. ఈ అప్రమత్తత.. పేలుడుకు ముందే ఉండి ఉంటే.. ఇలాంటి ఘోరం జరిగేది కాదు కదా. ఇదే అలర్ట్నెస్.. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలపై ఉండి ఉంటే.. చాలా ప్రాణాలు పోకుండా ఉండేవి కదా! నిజానికి.. డాక్టర్ ఉమర్ తప్పించుకు తిరుగుతున్న విషయంపై నిఘా అధికారులు ఢిల్లీ పోలీసులకు ముందే సమాచారం ఇచ్చారని చెబుతున్నారు. ఉమర్ని



పట్టుకోవడంలో ఢిల్లీ పోలీసుల వైఫల్యం ఉందన్న వాదన ఇప్పుడు చర్చకు వస్తోంది. సో.. పోలీసులు, నిఘా వ్యవస్థ మధ్య సమన్వయం లోపించిందనే విషయం అర్థమవుతోంది.ఈమధ్యకాలంలో టెర్రరిస్టుల మోడ్ ఆఫ్ ఆపరేషన్ మారుతోంది. స్లీపర్ సెల్స్ వయా ప్రొఫెషనల్స్ అన్నట్లుగా ఉంది. సమాజంలో డాక్టర్లుగానూ, ఇతర కీలక వృత్తుల్లోనూ చలామణీ అవుతూ కనిపిస్తారు. లోపల మ్యాటర్ మరోలా ఉంటోంది. ఫరీదాబాద్లో 2900 కిలోల అమ్మోనియం నైట్రేట్తో దొరికిన నలుగురు డాక్టర్లే ఇందుకు నిదర్శనం. పరిస్థితులు చూస్తుంటే.. ఇంటెలిజెన్స్ ఇంకా అడ్వాన్స్ అవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇల్లీగల్గా రవాణా అయ్యే అమ్మోనియం నైట్రేట్ లాంటి పేలుడు పదార్థాలపై నిఘా మరింత కట్టుదిట్టం కావాల్సిందే. నిజానికి అమ్మోనియం నైట్రేట్ ఫర్టిలైజర్గా పంట మొక్కల పెరుగుదలకు వాడుతారు. దానికి ఫ్యూయెల్ కలిపితే యమ డేంజర్గా మారుతుంది. పవర్ఫుల్ బాంబ్ మెటీరియల్ అవుతుంది. ఒక్క చిన్న ట్రిగ్గర్తో షాక్ వేవ్ మాదిరి ఎక్స్ప్లోడ్ అవుతుంది. అందుకే.. అమ్మోనియం నైట్రేట్ %-% 2012 రూల్స్ని మరింత కఠినతరం చేయాలి. ఫేక్ ఫర్టిలైజర్ ఆర్డర్స్ని ఓ కంట కనిపెట్టాలి. ఎక్కడపడితే అక్కడ ఉండే నిల్వలను గుర్తించాలి.భారత్లో.. రా, ఐబీ, ఎన్ఐఏ, స్టేట్ ఇంటలిజెన్స్ లాంటి కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థలు ఉన్నప్పటికీ.. అప్పుడప్పుడు పేలుళ్లు సంభవిస్తూనే ఉన్నాయ్. ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయ్. కేంద్ర నిఘా ఏజెన్సీలు సేకరించిన సమాచారం, రాష్ట్ర పోలీసులు, స్థానిక భద్రతా దళాల మధ్య సమర్థవంతంగా త్వరితగతిన పంచుకోబడటం, దానిపై చర్యలు తీసుకోవడంలో లోపాలు ఉన్నాయని గతంలో అనేక దాడుల తర్వాత కమిటీలు తెలిపాయ్. కొన్ని ఉగ్రవాద సంస్థలు.. దేశంలోని యువతని ఆకర్షించి, వారిని ఉపయోగించుకోవడం.. నిఘా సంస్థలకు కొత్త సవాలుగా మారింది. దాంతో.. లోకల్ టెర్రర్ నెట్వర్క్ను పసిగట్టడం కష్టమవుతోందనే చర్చ ఉంది. ఇక.. ఉగ్రవాదులు ఎన్క్రిప్టెడ్ కమ్యూనికేషన్స్, డ్రోన్లు, ఐఈడిల తయారీకి సంబంధించిన.. సరికొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. వీటికి దీటుగా.. నిఘా వ్యవస్థ తన టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ చేసుకోవడం సవాలుగా మారుతోంది. ఇక.. నిఘా వ్యవస్థలో.. క్షేత్ర స్థాయిలో కీలక సమాచారాన్ని సేకరించే.. హ్యూమన్ ఇంటలిజెన్స్ సిబ్బంది కొరత, సరైన ట్రైనింగ్ లేకపోవడం లాంటి లోపాలు కూడా ఉన్నాయనే విమర్శలున్నాయ్.క్షేత్ర స్థాయిలో తనిఖీలు లేకపోవడం కూడా ఇలాంటి దాడులకు కారణంగా కనిపిస్తోంది. రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, బస్టాండ్ల లాంటి రద్దీ ప్రదేశాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తత, తనిఖీ పద్ధతుల్లో లోపాలు ఉండటం కూడా కారణమంటున్నారు. మరోవైపు భద్రత, నిఘా వ్యవస్థలకు అవసరమైన నిధులు, అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు సమయానికి అందట్లేదనే చర్చ ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. దేశంలో నిఘా వైఫల్యం అనేది.. వివిధ స్థాయిల్లో జరుగుతోంది. సమన్వయం లేకపోవడం ఆపరేషన్ ఫెయిల్యూర్ల కారణంగా.. ఇలాంటి ఉగ్రదాడులు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఢిల్లీలో పేలుడుకు సంబంధించి.. త్వరలోనే దర్యాప్తు సంస్థల నుంచి మరిన్ని వివరాలు వెల్లడయ్యాకే.. దీనికి అసలు కారణమేంటన్న దానిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నిర్మలా సీతారామన్ సంతకం ఫోర్జరీ

- రూ.99 లక్షలు బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు
- సైబర్ దోపిడీ వెనక విదేశీ లింకులున్నట్టు అనుమానాలు



ఢిల్లీ: డిజిటల్ అరెస్ట్ .. ఈ మధ్య సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పంథా. కేసుల్లో ఇరుక్కున్నారంటూ నమ్మించి వారిని భయపెట్టి, ఒత్తిడికి గురిచేస్తారు. దాన్ని ఆసరాగా తీసుకొని ఆ తర్వాత డబ్బులు దండుకుంటారు. తాజాగా పుణెకు చెందిన ఓ రిటైర్డ్ ఎల్ఐసీ అధికారిణిని సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరిట మోసగించి.. రూ.99 లక్షలు దోచుకున్నారు. ఇందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పుణెకు చెందిన 62 ఏళ్ల రిటైర్డ్ ఎల్ఐసీ అధికారిణికి ఇటీవల డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీకి ప్రాతినిధ్యం వహిస్తున్నానని పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి నుంచి కాల్ వచ్చింది. ఆమె ఆధార్-లింక్డ్ మొబైల్ నంబర్ను మోసపూరిత లావాదేవీల కోసం దుర్వినియోగం చేశారని అతడు పేర్కొన్నాడు.కొద్దిసేపటికి ఓ దుండగుడు తనను తాను జార్జ్ మాథ్యూ అనే సీనియర్ పోలీసు అధికారిగా పరిచయం చేసుకుంటూ.. ఆమెకు వీడియో కాల్ చేశాడు. మోసపూరిత లావాదేవీల నేపథ్యంలో ఆమెపై మనీలాండరింగ్ కేసు నమోదు చేశామని.. బ్యాంక్ ఖాతాలను కూడా స్తంభింపజేస్తామని హెచ్చరించాడు. ఈ నేరాలకు గాను కేంద్ర ఆర్థికశాఖ నుంచి అరెస్టు వారెంట్ జారీ అయినట్లు పేర్కొంటూ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నకిలీ సంతకమున్న వారెంట్ ను పంపాడు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడినందుకు డిజిటల్ అరెస్టు చేశామని.. వాట్సప్ కాల్ను కట్ చేయకుండా దర్యాప్తు అధికారి నిఘాలో ఉండాలని షరతు విధించాడు.

**ఎర్రకోట వద్ద రెక్కీ.. రిపబ్లిక్ డే టార్గెట్: పేలుడు ఘటనలో మరిన్ని వివరాలు..!**

ధ్రువీకరణ కోసం ఆమె వద్ద ఉన్న నిధులన్నింటినీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాలకు బదిలీ చేయాలని ఆదేశించాడు. లేదంటే ఈ కేసులో శిక్ష పడుతుందని బెదిరించడంతో ఆందోళన చెందిన వృద్ధురాలు.. అతడు చెప్పినట్లుగా వివిధ ఖాతాలకు రూ.99 లక్షలను బదిలీ చేసింది. తర్వాత అతడిని సంప్రదించడానికి ప్రయత్నించగా.. స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయానని గ్రహించి పుణె సిటీ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. డబ్బు బదిలీ చేసిన బ్యాంకు ఖాతాలను గుర్తించామని.. వాటిని బ్లాక్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇటీవల ముంబయిలో వెలుగులోకి వచ్చిన రూ.58 కోట్ల డిజిటల్ అరెస్ట్ మోసం కేసులో విదేశీ లింకులు బయటపడినట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం వెల్లడించింది. ఈ కేసులో హాంకాంగ్, చైనా, ఇండోనేసియాతో సంబంధాలున్న అంతర్జాతీయ నెట్వర్కు కనుగొన్నట్లు తెలిపింది. దేశంలో అతిపెద్ద డిజిటల్ స్కామ్లలో ఒకటైన ఈ కేసులో సైబర్ మోసగాళ్లు ఈడీ అధికారులుగా నటిస్తూ.. ముంబయికి చెందిన వ్యాపారవేత్త నుండి రూ.58 కోట్లు దోచుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# మావాళ్లు ప్రతిభావంతులు కారు

- అందుకే విదేశీ ఉద్యోగుల అవసరం ఉంది
- హెచ్1బీ వీసా సంస్కరణలపై మాట మార్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్






వాసింగ్టన్ : హెచ్-1బీ వీసా విధానాలను కఠినతరం చేస్తూ వస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్వరం మార్చారు. హెచ్-1బీ సంస్కరణలను సమర్థిస్తూ, అమెరికాలో అనుకున్న స్థాయిలో ప్రతిభావంతులు లేరని చెప్పారు. అందకే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను అమెరికాకు తీసుకురావడం కోసం విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అవసరమేనని అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలి. సరైన శిక్షణ లేకుండా తయారీ, రక్షణ రంగాల్లోని ముఖ్యమైన స్థానాల్లో నిరుద్యోగ అమెరికన్లను నియమించుకోలేం. రక్షణ రంగానికి చెందిన జార్జియాలోని ఓ ఫ్యాక్టరీ నుంచి పెద్ద మొత్తంలో విదేశీ కార్మికులను తొలగించడం వల్ల ఉత్పత్తుల తయారీలో సంక్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంది. అమెరికన్ కార్మికుల వేతనాలను పెంచడానికి మద్దతిస్తాం. దేశంలో పారిశ్రామిక, సాంకేతిక రంగాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే విదేశీ ప్రతిభను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. దక్షిణ కొరియా నుంచి వచ్చిన కార్మికులు బ్యాటరీలను తయారుచేయడంలో చాలా ప్రతిభ కలిగి ఉంటారు. అటువంటి పరిశ్రమలకు ప్రత్యేక నైపుణ్యం అవసరం. శిక్షణ లేని, దీర్ఘకాలిక నిరుద్యోగ కార్మికులతో ఆ స్థానాలను భర్తీ చేయలేం' అని ట్రంప్ స్పష్టం చేశారు.1990లో ప్రారంభమైన వీసా కార్యక్రమాన్ని అమెరికాలో కొరత ఉన్న రంగాల్లో ఉన్నత విద్యావంతులు, నిపుణులైన విదేశీ నిపుణులను నియమించుకోవడానికి తీసుకువచ్చారు. అయితే ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హెచ్-1బీ వీసా విధానంపై కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. హెచ్-1బీ వీసా రుసుము ఇప్పటివరకు దాదాపు రూ.1 లక్ష నుంచి రూ.6 లక్షల మధ్యే ఉండేది. కానీ ఇప్పుడు ఏకంగా దానిని రూ.88 లక్షలకు పెంచింది ట్రంప్ సర్కార్. ఆ తర్వాత కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులకు మాత్రమే వార్షిక రుసుము లక్ష డాలర్లు ఉంటుందని వైట్హౌస్ క్లారిటీ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న వీసా హోల్డర్లకు లేదా పునరుద్ధరణలకు ఈ ఫీజు పెంపు ఉండబోదని తెలిపింది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాలు ఉన్నవారు భారత్ లేదా విదేశాలను సందర్శించేవారు అమెరికాకు ఆందోళనతో తిరిగి రావాల్సిన పనిలేదని చెప్పింది.ముఖ్యంగా ఈ వీసా కార్యక్రమం కింద భారత్కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతూ, వేలాది మంది నిపుణులను అమెరికాకు పంపిస్తున్నాయి. ఏడాదికి సుమారుగా 6,50,000 వీసాలను అందిస్తుండగా, మరో 20,000 వీసాలను అమెరికాలో డిగ్రీ పూర్తి చేసిన వారికి అదనంగా కేటాయిస్తారు. అమెరికా ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలు వల్ల అమెరికాలో ట్రంప్పై వ్యతిరేకత, చట్టసభ్యుల నుంచి వస్తున్న డిమాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో తాజాగా హెచ్-1బీ వీసాపై చేసిన వ్యాఖ్యల్లో కొంత మార్పు వచ్చినట్లు తెలుస్తోంది.

# గోడి మీడియాను నమ్మొద్దు

**సర్వేలపై తేజస్వి యాదవ్ ధ్వజం**




పట్నా: ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై మహాఘట్బంధన్ ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మండిపడ్డారు. 'గోడి మీడియా' చేస్తున్న తప్పుడు సర్వేలు అని ధ్వజమెత్తారు. బుధవారం తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడారు. మంగళవారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఒత్తిడితో ఈ సర్వేలు వచ్చాయన్నారు. 'సర్' సమయంలో గోడి మీడియా బీహార్లోకి ప్రవేశించి చేసిన సర్వేగా పేర్కొన్నారు.నవంబర్ 14న ఫలితాలు మహాఘట్బంధన్కు అనుకూలంగా ఫలితాలు వస్తాయని.. నవంబర్ 18న ప్రమాణస్వీకారం ఉంటుందని తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. రాత్రి 7 గంటలకు పోలింగ్ ముగిస్తే.. అంతక ముందే ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయని.. ఓటింగ్ ముగియకుండానే సర్వేలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మాకు అందుతున్న సమాచారం మేరకు ఫలితాలు మహాఘట్బంధన్కు .




# భాగస్వామ్య సదస్సుకు ముస్తాబైన
# సాగర తీరం

**14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు - ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**
**ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు - రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో 410 ఒప్పందాలు**
**7.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా - ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సిర్మా ఎస్జీఎస్**

**కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో 5వసారి 'భాగస్వామ్య సదస్సు'కు విశాఖ నగరం సిద్ధమవుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేవలం ఒకసారి సదస్సు నిర్వహించగా, క్షేత్రస్థాయిలో గ్రౌండింగ్ చేసి ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమలు 6-8 శాతం కూడా లేవు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గతంలోలా కాకుండా ప్రతి ఒప్పందం క్షేత్రస్థాయిలో కార్యాచరణకు వచ్చేలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. 'టెక్నాలజీ ట్రస్ట్ అండ్ ట్రేడ్ - నావిగేటింగ్ ది న్యూ జియో ఎకనామిక్ ఆర్డర్' అనే థీమ్తో ఈ నెల 14, 15 తేదీల్లో సదస్సు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**



విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో చర్చించే అంశాలను ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ సెషన్లు.. 5 కంట్రీ సెషన్లు నిర్వహించనుంది. వివిధ దేశాల ప్రతినిధులు, పలు ప్రముఖ కంపెనీల సీఎక్స్వోలు, ఆర్థిక నిపుణులు అందులో పాల్గొననున్నారు. వివిధ దేశాల్లో వాణిజ్యానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వివిధ విభాగాలకు సంబంధించి 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వాటి ద్వారా సుమారు రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని అంచనా.

### ప్రపంచ ప్రతినిధుల రాక..

రెండు రోజులపాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ సెషన్లు, ఐదు కంట్రీ సెషన్లు నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉండే ప్రముఖ కంపెనీల సి ఎక్స్ ఓలు, ఆర్థిక నిపుణులు సైతం హాజరు కానున్నారు. దాదాపు 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వీటి ద్వారా పది లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఒక అంచనా. ఇదే విషయంపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ పెట్టుబడుల ద్వారా ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ కార్యరూపం దాల్చుతుందని అభిప్రాయపడ్డారు నారా లోకేష్. ఏపీకి పరిశ్రమల ద్వారా పన్నుల ఆదాయం లభించనుంది. ఆపై పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరగనుంది.

### కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం..

ఈ పెట్టుబడుల సదస్సుకు కేంద్ర ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంది. విశాఖ వేదికగా రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, అశ్విని వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్ లు హాజరు కానున్నారు. 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన ఎనిమిది మంది స్పీకర్లు ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. 82 ప్రాజెక్టులకు సంబంధించి శంకుస్థాపనలు చేయనున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సు వేదికగా కీలక నిర్ణయాలు ఉండబోతున్నాయి.



### గత ఆరు నెలలుగా సన్నాహాలు..

వాస్తవానికి విశాఖలో పెట్టుబడుల సదస్సు పెట్టాలని ఆరు నెలల కిందట నిర్ణయించారు. గత ఏడాది దావోస్ పెట్టుబడుల సదస్సుకు వెళ్లారు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం లోకేష్ లతో కూడిన బృందం. అయితే అప్పట్లో ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదు. ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలిశారు. వారితో చాలా విషయాలను చర్చించారు. అప్పుడే విశాఖ పెట్టుబడుల సదస్సుకు ఆలోచన చేశారు. గత ఏడాదిగా దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా జరిగింది. ఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సుకు సైతం చంద్రబాబు హాజరయ్యారు. అయితే గత ఆరు నెలలుగా దేశీయ, విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలుస్తూ వచ్చారు. వారంతా ఈ సదస్సుకు రానున్నారు. అయితే ఇది ఏపీ అభివృద్ధికి గేమ్ చేంజర్ గా నిలుస్తుందని భావిస్తున్నారు.

### గతానికి, ఇప్పటికీ వ్యత్యాసం ఇదే:

గతంలో జరిగిన సదస్సులకు, తాజాగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సుకు ఓ వ్యత్యాసం ఉంది. సదస్సుకంటే ముందే పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఏం కావాలో అన్నింటినీ సమకూర్చేలాకసరత్తు జరిగింది. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి. ఏపీఐఐసీఆధ్వర్యంలో 'ల్యాం డ్బ్యాంక్' ఏర్పాటు చేసి తక్కువ ధరకు భూములు కేటాయిస్తున్నారు. ఆర్సెలార్ మిత్తల్, ఎన్టీపీసీ, గూగుల్, సిఫీ, టీసీఎస్, కొన్ని ఐటీ కంపెనీలకు భూ కేటాయింపులు వేగంగా పూర్తిచేశారు. ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రకటించడంతోపాటు, జీఎస్టీపైనా ప్రభుత్వ వాటాను రాయితీగా ఇస్తున్నారు. కొత్త రహదారులు, పోర్టులు, ఎయిర్పోర్టులకు పచ్చజెండా ఊపారు.

### సమీపిస్తున్న సమయం, సిద్ధమవుతున్న సాగరతీరం:

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 14, 15న భారీస్థాయిలో తలపెట్టిన 'భాగస్వామ్య సదస్సు' నిర్వహణకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు వేగవంతం చేసింది. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ అనుకూలమైన రాష్ట్రమని పేర్కొంటూ నగరంలో పలు చోట్ల హోర్డింగులు ఏర్పాటు చేశారు. సదస్సు గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వాటిపై క్యూఆర్ కోడ్లు ముద్రించారు.

### 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' నినాదం

'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పుతీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్వేగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి.

**గొట్టిపాటి నాగేశ్వరరావు**
**ఏపి ప్రధాన బ్యూరో ప్రతినిధి - ఒంగోలు**



## పెట్టుబడులు ఎందుకు పెట్టాలంటే

ఈజ్ ఆఫ్ డూయింగ్', 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' బిజినెస్లలో రాష్ట్రం ముందంజలో ఉంది. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్కు సోలార్, విండ్, పంప్డ్స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీలో టాటా, నవయుగ వంటి పెద్ద కంపెనీలు ఇప్పటికే రూ.3.50 లక్షల కోట్లు పెట్టు బడులు పెట్టాయి. సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకునే పరిశ్రమలు గ్రౌండ్ అయ్యేలోగా 'పోలవరం' పూర్తిచేసి నీటిని అందించనున్నారు. లాజిస్టిక్స్ రంగంలో పోర్టులు, ఎయిర్పోర్టులు ప్రధానం.

**పోర్టులు అందుబాటులోకి తెచ్చేలా అడుగులు**

రాష్ట్రంలో ప్రస్తుతం విశాఖ, గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ మేజర్ పోర్టులు ఉన్నాయి. నూతన పెట్టుబడులతో పరిశ్రమలు పూర్తయ్యేనాటికి మూలపట్నం, రామాయపట్నం, మచిలీపట్నం,



కాకినాడ డీప్ వాటర్ యాంకరేజ్ పోర్టులు అందుబాటులోకి తెచ్చేలా అడుగులు వేస్తున్నారు. రూ.70,000 కోట్లతో రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. అందులో అమరావతి రింగ్రోడ్డు, అమరావతి-బెంగళూరు, అమరావతి-హైదరాబాద్ ఎక్స్ప్రెస్వే ఉన్నాయి. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్లకు ప్రధాని మోదీ ఇటీవల రూ.5000 కోట్లు ప్రకటించారుసదస్సు అయ్యాక మరిన్ని పెట్టుబడులు: సదస్సు కంటే ముందే పరిశ్రమలకు ఏం కావాలో ప్రభుత్వం సమకూర్చుతోందని రుషికొండ ఐటీ హిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ ఒ.నరేష్కుమార్ తెలిపారు. తక్కువ ధరలకు భూములు ఇచ్చి ఆహ్వానిస్తోందని అలానే ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ వస్తే చదరపు అడుగుకు రూ.2000 సబ్సిడీ ప్రకటించిందని తెలిపారు. ఈ సదస్సు అయ్యాక ప్రోత్సాహకాలు, రాయితీలు తెలుసుకుని మరిన్ని పెట్టుబడులొస్తాయని వివరించారు.

## చంద్రబాబు వరుస భేటీలు షురూ




బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**నవంబర్ 13, గురువారం :**

గురువారం విశాఖలోని నొవటెల్లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియా - యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

**నవంబర్ 14, శుక్రవారం :**

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిధులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రైడ్' సెషన్ జరగనుంది. మధ్యా హ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ ఛైర్మన్తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్లో పాల్గొంటారు.

**నవంబర్ 15, శనివారం**

సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్బెర్గ్ మీడియా ఇంటరాక్షన్లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు. లిరూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :లి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది



సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
గురువారం
13 నవంబర్ 2025



సూర్య సినిమా

## సంతాన లేమి అనే సమస్యను ఎంటర్ టైనింగ్ గా, ఎమోషన్‌గా చెప్పడం క్లిష్టమైన పని

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాలో జాక్ రెడ్డి అనే వైవిధ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు డైరెక్టర్, యాక్టర్ తరుణ్ భాస్కర్. ఫ్యునెరల్ సర్వీసెస్ నడిపే జాక్ రెడ్డికి కుల పట్టింపు ఎక్కువే. ఆయన ఈ పాత్రలో ఎంటర్ టైన్ చేయబోతున్నారు. రీసెంట్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ ప్రివ్యూ చూసిన తరుణ్ భాస్కర్..సినిమా చాలా బాగుందంటూ ప్రశంసించారు. సొసైటీలో ప్రస్తుతం ఉన్న ఇన్ ఫెర్టిలిటీ ఎలిమెంట్ తో ఫన్, ఎమోషన్ కలిపి ఇలాంటి సినిమా చేయడం చాలా కష్టమని, "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీమ్ ఆ విషయంలో సక్సెస్ అయ్యారని తరుణ్ భాస్కర్ అన్నారు.




తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ – "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాలో నటిస్తున్నప్పుడు నాకు కొన్ని సందేహాలు ఉండేవి. కానీ మూవీ చూశాక నా అనుమానాలు అన్నీ ఎగిరిపోయాయి. ఇదొక డీసెంట్ మూవీ. సరదాగా అలా మూవీ అంతా వెళ్లిపోయింది. మనం బాలీవుడ్ లో ఆయుశ్మాన్ ఖురానా మూవీస్ చూస్తుంటాం. అలాంటి ఫీల్ కలిగింది. సొసైటీలో ఇప్పుడున్న సంతాన లేమి అనే సమస్యను ఎంటర్ టైనింగ్ గా, ఎమోషన్ గా చెప్పడం క్లిష్టమైన పని. "సంతాన ప్రాప్తిరస్తు" టీమ్ ఆ విషయంలో సక్సెస్ అయ్యారు. ఇంట్లో చేసిన మంచి తెలుగు మీల్స్ తిన్నప్పుడు ఎలాంటి తృప్తి ఉంటుందో, అలాంటి ఫీల్ ఈ సినిమా చూస్తున్నప్పుడు కలిగింది. సినిమా ఎక్కడా హెవీగా అనిపించలేదు, ఓవర్ డ్రామా లేదు, సరదాగా చూస్తూ వెళ్లాను. నేను చేసిన జాక్ రెడ్డి క్యారెక్టర్ లాంటి వాళ్లు బయట కనిపిస్తుంటారు. పైకి టఫ్‌గా కనిపిస్తున్నారుగానీ వాళ్ల లోపల సాఫ్ట్ నెస్ ఉంటుంది. ఈ క్యారెక్టర్‌కు స్పిన్నాఫ్ కూడా చేసుకోవచ్చు. డైరెక్టర్ సంజీవ్ రెడ్డి చాలా క్లారిటీతో ఈ సినిమాను రూపొందించాడు. చైతన్య క్యారెక్టర్‌లో విక్రాంత్ పర్ఫెక్ట్‌గా కుదిరాడు. కాస్టింగ్ అందరి నుంచి మంచి పర్ ఫార్మెన్స్ చూస్తారు. అలాగే టీమ్ అంతా హానెస్ట్‌గా చేసిన వర్క్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. ఈ నెల 14న "సంతాన ప్రాప్తిరస్తు" తప్పకుండా చూడండి అన్నారు.

## 21న 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్'

వరల్డ్ వైడ్‌గా సిల్వర్ స్క్రీన్ పై సెన్సెషనల్ క్రియేట్ చేసి, 2024 ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయిన 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్' (he Face of the Faceless) మూవీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ట్రై లైట్ క్రియేషన్స్ నిర్మించిన ఈ మూవీని దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ మద్దతుతో ఈ మూవీ నవంబర్ 21న తెలుగు వెర్షన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలించాంబర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఒకప్పటి హీరో రాజా మాట్లాడుతూ.. ఒకప్పుడు నటుడుగా ఈ ఫిలిమ్ ఛాంబర్ కు వచ్చాను. ఇప్పుడు ఒక పాస్టర్‌గా వచ్చాను. క్షమాపణ అనేది అందరి వల్ల అయ్యేది కాదు. క్షమాపణ అనేది గొప్పది. రాణి మారియా త్యాగం గురించి సినిమా ఉంటుంది. ఈ సినిమాను ప్రతీ ఒక్కరూ ప్రమోట్ చేయాలి. 123 అవార్డులు పొందిన సినిమా ఇది. ఆస్కార్‌కు కూడా ఎంట్రీ వచ్చిన సినిమా. నవంబర్ 21న విడుదలయ్యే ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరుకుంటున్నాను." అని అన్నారు. దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ సీఈఓ డాక్టర్ ఐ. లూర్దూ రాజ్ మాట్లాడుతూ.. "క్షమాపణ అనేది గొప్పది. ఒకరిని క్షమిస్తేనే శాంతి ఉంటుంది. చాగంటి ప్రొడక్షన్స్ సపోర్ట్ చేస్తుంది. ప్రపంచాన్ని కదిలించిన ఈ సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుంది. అందరు ఆదరించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.



## రెబల్ స్టార్ డమ్ 'రాజాసాబ్'



**భారతీయ సినిమా కీర్తిని కొత్త శిఖరాలకు చేరుస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ నట ప్రస్థానం నేటికి 23 ఏళ్లకు చేరుకుంది. ఈశ్వర్ సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్ ఫుల్‌గా కొనసాగుతోంది. ఈశ్వర్ తర్వాత వరుసగా 'రాఘవేంద్ర', 'వర్షం', 'అడవిరాముడు', 'చక్రం', 'ఛత్రపతి', 'పౌర్ణమి', 'యోగి', 'మున్నా' 'బుజ్జిగాడు' 'బిల్లా', 'ఏకనిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'రెబల్', 'మిర్చి' వరకు ప్రభాస్ జర్నీ ఒక ఫేజ్ అయితే బాహుబలితో ఆయన పాన్ ఇండియా జర్నీ బిగిన్ అయ్యింది. బాహుబలి రెండు చిత్రాల తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకుంటున్నాడు. ప్రభాస్ రెండు సార్లు (బాహుబలి2, కల్కి 2898 ఎడి) వెయ్యి కోట్ల రూపాయల గ్రాస్ సినిమాలను ఖాతాలో వేసుకోవడం ఒక రేర్ రికార్డ్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియ న్లకుపైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా ప్రభాస్ నిలిచారు.**

ప్రభాస్ తొలి సినిమా "ఈశ్వర్" 2022, నవంబర్ 11న ప్రేక్షకుల ముందుకొచ్చింది. రెబల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు స్పెషల్ డేగా గుర్తుంచుకుంటారు. రెబల్ స్టార్ నట ప్రస్థానం 23 ఏళ్లకు చేరుకున్న సందర్భాన్ని సెలబ్రేట్ చేస్తూ ఆయన కొత్త సినిమా "రాజా సాబ్" నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో అల్ట్రా స్టైలిష్ లుక్ లో సరికొత్త మేకోవర్ లో ప్రభాస్ ఆకట్టుకుంటున్నారు. ప్రభాస్ కెరీర్‌లో మరో ప్రెస్టీజియస్ మూవీగా తెరకెక్కుతున్న "రాజా సాబ్" సినిమా వచ్చే సంక్రాంతి పండుగకు జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

మరోవైపు రెబల్ స్టార్ ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు లైనప్ చేసుకున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టీ సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఫౌజీ ప్రభాస్ చేస్తున్న హ్యూజ్ ప్రాజెక్ట్స్. వీటితో పాటు వైజయంతీ మూవీస్ నిర్మాణంలో దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందించనున్న కల్కి 2 కూడా ప్రభాస్ లైనప్ లో ఉంది. ప్రభాస్ చేస్తున్న ఈ సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సరికొత్త సంచలనాలు సృష్టించబోతున్నాయి.

## సీత ప్రయాణం కృష్ణతో



ఖుషి టాకీస్ పై నిర్మించిన సీత ప్రయాణం కృష్ణతో నవంబర్ 14 న గ్రాండ్‌గా రిలీజ్ అవబోతుంది. ఈ సినిమాలో రోజా భారతి, దినేష్, సుమంత్, అనుపమ నటించారు. ఈ చిత్రానికి దర్శకుడిగా దేవేందర్. ఈస్ట్ వెస్ట్ ఎంటర్టైన్మెంట్స్ ప్రెజెంటర్‌గా డా. రాజీవ్, డా. రోజా భారతి ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. శరవణ వాసుదేవన్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం ప్రెస్ మీట్ గ్రాండ్‌గా హైదరాబాద్‌లో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో.. డైరెక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. సీత ప్రయాణం కృష్ణ సినిమా లో పని చేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి టెక్నీషియన్‌కి థాంక్ యూ. మా సినిమాని అన్ని తానై మోసిన రోజా భారతిగారికి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. నవంబర్ 14 న రిలీజ్ అవుతున్న మా సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటునాను.

## 'పిఠాపురంలో' 'అలా మొదల్కైంది'

'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పిఠాపురంలో'. దీనికి ఉపశీర్షిక 'అలా మొదల్కైంది'. డా. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్,మణిచందన, సన్నీ అఖిల్, విరాట్, సాయిప్రణీత్ , శ్రీలు, ప్రత్యూష తదితరులు ఈ చిత్ర ప్రధాన తారాగణం. మహేష్‌చంద్ర సినిమా టీమ్ పతాకంపై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ "ఈ సినిమా కాన్సెప్ట్ గురించి దర్శకులు చెప్పారు. మంచి సందేశాత్మక చిత్రంగా అనిపిస్తోంది. యువతరం కుటుంబ సమేతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఎలా ఎదగాలనే సందేశం ఈ సినిమాలో ఉంది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలి" అని చెప్పారు. డా. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఇవాళ సమాజంలో ఏం జరుగుతుందనే పాయింట్‌ని దర్శకుడు మహేష్‌చంద్ర అద్భుతంగా డీల్ చేశాడు. స్టోరీ నచ్చి నేను కూడా ఇష్టంగా ఈ సినిమా చేశాను. 'ఆ నలుగురు', 'మీ శ్రేయోభిలాషి', 'ఓనమాలు' తరహాలోనే సందేశాన్ని అందిస్తూనే యువతరాన్ని ఆకట్టుకునే అంశాలున్న సినిమా ఇది" అని తెలిపారు. నటుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ "ఇది మూడు కుటుంబాల కథ. ఈ ఇంటర్‌నెట్ యుగంలో తల్లిదండ్రులంటే గౌరవం కనబరచని యువతకు కనువిప్పు కలిగించే చిత్రం ఇది" అని పేర్కొన్నారు.




## సమ్మర్ ఫైట్ మధ్య ఆ ఇద్దరు స్టార్స్

**సంక్రాంతి, దసరా, దీపావళి, క్రిస్మస్ తో పాటు సినిమాలకు సమ్మర్ కూడా ఒక మంచి అడ్వాంటేజ్ అవుతుంది. సమ్మర్ లో సినిమా వచ్చింది అంటే కచ్చితంగా స్కూల్స్, కాలేజెస్ హాలీడేస్ కాబట్టి కచ్చితంగా ఎంగేజ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. ఐతే నెక్స్ట్ సమ్మర్ స్టార్ సినిమాలతో పాటు యువ హీరోల సినిమాలు కూడా పోటీలో దిగుతున్నాయి. అవి కూడా ఒకటి రెండు కాదు ఏకంగా 11 సినిమాలు సమ్మర్ రేసులో రిలీజ్ కు పోటీ పడుతున్నాయి. మార్చి 27న చరణ్ పెద్ది.. మార్చి ఎండింగ్ లో ఆల్రెడీ చరణ్ పెద్ది వస్తుంది. మార్చి 27న ఈ సినిమా రిలీజ్ ప్లాన్ చేశారు. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రమోషనల్ కంటెంట్ కూడా అదిరిపోతుంది.**






ఐతే దానికన్నా ముందు కె.జి.ఎఫ్ యష్ హీరోగా టాక్సిక్ సినిమా వస్తుంది. ఆ సినిమా ప్రమోషన్స్ ఇంకా మొదలు పెట్టలేదు. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్ లో నేషనల్ వైడ్ గా మరోసారి తన సత్తా చాటాలని చూస్తున్నాడు యష్. ఇక ఈ రెండు సినిమా లతో పాటు నాగ చైతన్య కార్తీక్ వర్మ సినిమా కూడా సమ్మర్ రేసులో రిలీజ్‌కు రెడీ అవు తుంది. విరూపాక్ష తర్వాత కార్తీ దండు చేస్తున్న ఈ సినిమా కూడా థ్రిల్లర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్ అవుతుందని అంటు న్నారు. ఈ సినిమాతో పాటు సాయి ధరం తేజ్ సంబరాల యేటిగట్టు కూడా సమ్మర్ రిలీజ్ కు ఫిక్స్ అయ్యింది. అసలైతే ఈ ఇయర్ సెప్టెంబర్‌లోనే రిలీజ్ అవ్వాల్సిన ఎస్.వై.జి సినిమా నెక్స్ట్ సమ్మర్ షిఫ్ట్ అయ్యింది. కొరియన్ కనకరాజుగా వరుణ్ తేజ్.. ఇక 2026 వేసవి టార్గెట్ తో వస్తున్నాడు వరుణ్ తేజ్. మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో కొరియన్ కనకరాజుగా వరుణ్ తేజ్ రాబోతున్నాడు. ఈ సినిమా కొరియన్, తెలుగు భాషల్లో రిలీజ్ ఉంటుందని టాక్.



ఈ మూవీని కూడా సమ్మర్ లోనే రిలీజ్ డేట్ ఉండేలా చూస్తున్నారు. వీరితో పాటు శర్వానంద్ భోగి కూడా సమ్మర్ కే రిలీజ్ అంటున్నారు. సంపత్ నంది డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా పీరియాడికల్ మాస్ మూవీగా రాబోతుంది. ఇక అడివి శేష్ డెకాయిట్ సినిమా మార్చి 19న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా టాక్సిక్ రిలీజ్ రోజే వస్తుంది. ఐతే ప్రాజెక్ట్ విషయంలో అడివి శేష్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఇక నిఖిల్ స్వయంభు సినిమా కూడా నెక్స్ట్ సమ్మర్ లోనే రిలీజ్ అంటున్నారు. ఈ సినిమా గురించి ఎలాంటి అప్డేట్స్ బయటకు రావట్లేదు కానీ సైలెంట్ గా షూటింగ్ చేస్తున్నారని తెలుస్తుంది. సూపర్ ఎంటర్‌టైనర్ గా విశ్వక్ సేన్ ఫంకీ.. నెక్స్ట్ సమ్మర్ కి సూపర్ ఎంటర్టైనర్ గా రాబోతుంది విశ్వక్ సేన్ ఫంకీ. అనుదీప్ కెవి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ హీరోయిన్ గా చేసింది. ఫంకీ టీజర్ తోనే తన మార్క్ చూపించాడు అందీప్. ఐతే ఈ సినిమా ఏప్రిల్ 14 లో రిలీజ్ లాక్ చేశారు. నెక్స్ట్ సమ్మర్ కి అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వస్తుందని ఆక్. ఐతే ఆ సినిమా రిలీజ్ డేట్ ఇంకా అనౌన్స్ చేయ లేదు. దాదాపు సమ్మర్ కే రిలీజ్ ఉండొచ్చని చెప్పు కుంటున్నారు. ఇక సమ్మర్ లోనే తన నెక్స్ట్ రిలీజ్ ను ప్లాన్ చేస్తున్నాడు బెల్లంకొండ శ్రీనివాస్. కిష్కింధపురి సిని మాతో సక్సెస్ అందుకున్న బెల్లం కొండ శ్రీనివాస్ నెక్స్ట్ జైంధవతో రాబో తున్నాడు. ఈ సినిమా సమ్మర్ కే రిలీజ్ టార్గెట్ అని తెలుస్తుంది. ఇక కె ర్యాంప్ తర్వాత కిరణ్ అబ్బవరం మళ్లీ 2026 సమ్మర్ కి తను చేస్తున్న చెన్నై లవ్ స్టోరీ రిలీజ్ ప్లానింగ్ చేస్తున్నాడు. ఆల్రెడీ చెన్నై లవ్ స్టోరీ టీజర్ రిలీజై ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇక ఆనంద్ దేవరకొండ ఆదిత్య హాసన్‌తో కలిసి చేస్తున్న సినిమా కూడా సమ్మర్‌లోనే రిలీజ్ అని చెబుతున్నారు. బేబీతో హిట్ కొట్టిన ఆనంద్ ఈసారి ఒక సూపర్ ఎంటర్ టైనర్ సినిమాతో రాబోతు న్నాడని తెలుస్తుంది. సో ఇలా ఒక సినిమా కాదు ఏకంగా 11 యువ హీరోల సినిమాలు సమ్మర్ రిలీజ్ కు పోటీ పడుతున్నాయి. ఐతే వీటిలో ఏ సినిమా మళ్లీ వాయిదా పడుతుంది. ఏది సమ్మర్ లో రిలీజ్ కు ఫిక్స్ అవుతుంది అన్నది మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది.

## "ఆయుధం" టీమ్‌కు థ్యాంక్స్ చెప్పిన ప్రొడ్యూసర్స్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన దీపావళి బ్లాక్ బస్టర్ మూవీ "కె–ర్యాంప్"లో రాజశేఖర్ హీరోగా నటించిన ఆయుధం సిని మాలోని ఇదేటమ్మా మాయా మాయా మైకం కమ్మిందా పాటను ఉపయోగించారు. హీరో ఇంట్రడక్షన్ సమ యంలో ఉపయోగించిన ఈ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎంతోమంది ఈ పాట బిట్‌కు రీల్స్, షార్ట్స్ చేశారు. ఇలా 'K–ర్యాంప్' సక్సెస్‌లో ఈ పాట కూడా ఒక భాగమైంది. ఈ నేప థ్యంలో ఆయుధం సినిమా హీరో రాజశేఖర్, నిర్మాతలు వజ్జా శ్రీనివాసరావు, ఎన్. అంజన్‌బాబు, దర్శకుడు ఎన్ శంకర్, సంగీత దర్శ కుడు వందేమా తరం శ్రీనివాస్‌లకు థ్యాంక్స్ చెప్పారు "K–ర్యాంప్" నిర్మాతలు రాజేశ్ దండ, శివ బొమ్మకు నిర్మాతలు రాజేశ్ దండ, శివ బొమ్మకు మాట్లాడుతూ – ఈ దీపావళికి మా "K–ర్యాంప్" సినిమాకు బ్లాక్ బస్టర్ విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మా సినిమాలో డాక్టర్ రాజశేఖర్ హీరోగా నటించిన ఆయుధం సినిమాలోని ఇదేటమ్మా మాయా మాయా పాటను పిక్ చేసుకున్నాం. ఇంతమంచి బ్లాక్ బస్టర్ సాంగ్ అందించారు వందేమాతరం శ్రీనివాస్. నిర్మాతలు వజ్జా శ్రీనివాసరావు, ఎన్.అంజన్‌బాబుకి, ఇలాంటి బ్లాక్ బస్టర్ సాంగ్ అప్పట్లోనే సెలెక్ట్ చేసుకున్న మా డైరెక్టర్ ఎన్ శంకర్‌కి థ్యాంక్స్. ఈ పాట మా సినిమాలో కూడా బాగా వైరల్ అయ్యి, ఎన్నో రీల్స్ వచ్చి మాకు ప్రమోషన్ పరంగా హెల్ప్ అయ్యింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.